విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం, 14 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు

అన్నమయ్య జిల్లా ఎస్పీగా ధీరజ్

జిల్లా ఎస్పీ
ధీరజ్ కునుబిలి

విశాలాంధ్ర బ్యూరో- అన్నమయ్య: అన్నమయ్య జిల్లా ఎస్పీగా ధీరజ్ నియమితులైయ్యారు. ధీరజ్ కునుబిల్లి ఇదివరకు అల్లూరి సీతారామరాజు జిల్లా అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్నారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి విజయానంద్ పలువురు ఐపిఎస్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ఆ మేరకు ధీరజ్ అన్నమయ్య జిల్లా ఎస్పీగా నియమించారు.

కడప జిల్లా ఎస్పీగా విశ్వనాథ్

జిల్లా ఎస్పీ
విశ్వనాథ్

విశాలాంధ్ర బ్యూరో-కడప: కడప జిల్లా ఎస్పీగా షెల్కే నాచికెత్ విశ్వనాథ్ నియమితులైయ్యారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఎస్పీలను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వ్యుల ను జారీ చేశారు. అందులో భాగంగా ఇంటెలిజెన్స్ ఎస్పీగా పనిచేస్తున్న విశ్వనాథ్‌కు కడప జిల్లా ఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు.

బ్యాంక్ మేనేజర్ ఉరేసుకుని ఆత్మహత్య

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కరూర వైశ్యా బ్యాంక్ మేనేజర్ సిహెచ్. పవన్ (రాయచోటి నివాసి, స్వస్థలం సుండుపల్లి మండలం చప్పుడు వాండ్ల పల్లి) శుక్రవారం బ్యాంకు భవనంలోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. భార్య అనూష తెలిపిన వివరాల ప్రకారం, పవన్‌కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవల బ్యాంకు పనుల్లో అధిక ఒత్తిడి కారణంగానే ఆయన ప్రాణాలు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. ఈ ఘటనపై రాయచోటి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పవన్ ఆత్మహత్యకు గల స్పష్టమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

మునుపటికీ నేటికి తేడా ఎంటి బాబూ..!

విశాలాంధ్ర-రాజంపేట: గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రస్తుత చంద్రబాబు సీఎంగా కూటమి ప్రభుత్వానికి తేడా ఏమిటో చెప్పాలని చంద్రబాబును శనివారం ఉదయం రాజంపేట ఏఐటియుసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య సూటిగా ప్రశ్నించారు. ..మెయిన్‌లో

- ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటు పరం చేయడం అభివృద్ధా..
- నీటి పారుదల ప్రాజెక్టులపైచిత్తశుద్ధి ఏదీ?
- యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కడ?
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలు పెంచము అని చెప్పలేదా..
- దేశ సంపదలను కాపాడటంలో యువత ముందు రావాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

మరుగునపడిన చిరుధాన్యాల సాగు

చిరుధాన్యాల సాగు మరుగునపడింది.. ఒకప్పుడు ఎటు చూసినా కనిపించే ఈ తృణధాన్యాల పంటలు ఏదో పదిశాతం మినహా మరెక్కడ దర్శనమివ్వలేదు.. వ్యాధులకు దివ్య ఔషదంగా పనిచేస్తాయని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. దీంతో ఇప్పుడు చిరుధాన్యాల పట్ల దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులు దగ్గరపడుతున్నారు. అయినా సాగు పట్ల రైతులు మొగ్గు చూపలేదు అలాగని అధికారులు కూడా ప్రోత్సహించలేదు. - విశాలాంధ్ర-తొండూరు

- కనిపించని ధాన్యరాసులు
- దీర్ఘకాలిక వ్యాధులకు దివ్యఔషదాలు
- సాగుపై మొగ్గు చూపని రైతులు
- ప్రోత్సహించని అధికారులు

ఒకప్పుడు గ్రామీణ భారత ఆర్థికానికి, ప్రజల ఆహార భద్రతకు ఆధారమైనవి చిరుధాన్యాలు. జొన్న, సజ్జ, కుర్ర, రాగులు వంటి పంటలు 70 నుంచి 80 శాతం వరకు రైతుల జీవనాధారంగా నిలిచేవి. తక్కువ నీరు, ఎండలు, పేద భూములుఇవన్నీ భయపడని ఈ పంటలు గ్రామీణ కుటుంబాలకు అన్నపూర్ణలా నిలిచాయి. అయితే కాలగమనంలో వరి, గోధుమలు ప్రాముఖ్యత పొందడంతో చిరుధాన్యాలు క్రమంగా కనుమరుగయ్యాయి. ఆకర్షణీయమైన ధరలు లేకపోవడం, ప్రభుత్వ మద్దతు తగ్గిపోవడం, వినియోగంలో మార్పులు రావడం కారణంగా రైతులు ఈ పంటల వైపు తిరిగి చూడలేదు. ఫలితంగా చిరుధాన్యాలు కేవలం పల్లెటూరి గుర్తులుగానే మిగిలిపోయాయి.

అయితే ఆధునిక జీవనశైలి తీసుకువచ్చిన అనారోగ్యాలు మళ్లీ ఈ పంటలకు పునర్జన్మనిచ్చాయి. బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి వ్యాధులు విపరీతంగా పెరగడంతో, వైద్యులు ప్రజలను చిరుధాన్యాలవైపు మళ్లిస్తున్నారు. జొన్న రొట్టెలు, రాగి సంగటి, సజ్జ పాయసం వంటి వంటలు మళ్లీ నగరాల్లోనూ ప్రాధాన్యత సాధిస్తున్నాయి. ఆరోగ్య పరిరక్షణలో చిరుధాన్యాలు కీలకమని పరిశోధనలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు కూడా చిరుధాన్యాల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. 2023ను ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం ద్వారా ప్రపంచం దృష్టి ఈ పంటలపై మరలింది. రైతులకు మద్దతు, వినియోగదారులకు అవగాహన పెరిగితే చిరుధాన్యాలు మళ్లీ పల్లెలను పుష్కలంగా నింపే రోజులు రానున్నాయనడంలో సందేహం లేదు. ఒకప్పుడు కనుమరుగైన చిరుధాన్యాలు, ఇప్పుడు ఆరోగ్య రక్షకులుగా మళ్లీ మన భోజనపట్టికలో స్థానం సంపాదిస్తున్నాయని చెప్పడంలో సందేహం లేదు.

ప్రమాదాలకు నిలయంగా నేషనల్ హైవే

- రద్దీగా చెన్నూరు కొత్త రోడ్డు - జరగబోవు సంఘటనలకు బాధ్యులు ఎవరు...?

విశాలాంధ్ర-చెన్నూరు: కడప కర్నూలు జాతీయ రహదారి పమాదాలకు నిలయంగా మారింది. చెన్నూరు కొత్త రోడ్డుపై నిరంతరం వందల సంఖ్యలో జనాలతో కిక్కిరిసి ఉంటుంది. జాతీయ రహదారికి ఇరువైపులా దుకాణాలు ముందుకు రావడంతో రోడ్డు చాలా ఇరుకుగా తయారైంది. జాతీయ రహదారి విస్తరణ దశబ్ద కాలం దాటినప్పటికీ అసంపూర్తిగా ఉండడం, అప్రోచ్ రోడ్లు, మురికి కాలువలు నిర్మించకపోవడంతో కొత్త రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది. ప్రతి ఆదివారాలు అలాగే పండుగ రోజులలో ఈ రద్దీ మరింత ఎక్కువై జాతీయ రహదారి పైనే వాహనాలు నిలిచి జనాలు ఎక్కువ సంఖ్యలో ఉంటారు. ఆటు

పోలీసులు కానీ ఇటు జాతీయ రహదారి అధికారులు కానీ పట్టించుకోరు. ఇటీవల కాలంలో నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యానికి, ప్రమాదాలకు గురవుతూ అనేకమంది గాయాలపాలవడంతో పాటు మరి కొంతమంది మృత్యువాత పడుతున్నారు. ప్రమాదాల నివారణకు హైవే అధికారులు కానీ పోలీసులు కానీ ఎలాంటి చర్యలు చేపటకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. చెన్నూరు ప్రజల గోడు ప్రజా ప్రతినిధులకు గాని, ఇటు అధికారులకు కానీ ..మిగతా 2లో

కళ్లార్పకుండా అపద్దాలు చెప్పడం.. జగన్‌కు అలవాటే..

- మెడికల్ కాలేజీలన్నీ అద్భుతమనడం హాస్యాస్పదం
- జగన్ హయాంలో వైద్యకళాశాలన్నీ శంకుస్థాపనలకే పరిమితం
- పునాదిరాళ్లు తప్ప అభివద్ధి శూన్యం
- ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: కళ్లార్పకుండా పచ్చి అపద్దాలు చెప్పడం వైసిపి అధినేత జగన్‌కు అలవాటేనని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విమర్శించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో వైద్యకళాశాలు అద్భుతంగా ఉన్నాయని డబ్బా కొట్టుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన మెడికల్ కళాశాలన్నీ శంకుస్థాపనలకే పరిమితమయ్యాయన్నారు. అక్కడ పునాది రాళ్లు అభివృద్ధి శూన్యమన్నారు. స్థానిక వైద్య కళాశాలను శనివారం ఆయన టిడిపి నాయకులతో కలిసి సందర్శించారు. ..మిగతా 2లో

క్లుప్తంగా

కరపత్రాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 15 నుండి 22వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన దశలవారి ఉద్యమానికి సంబంధించిన కంపత్రాలను శనివారం ఇక్కడి ఆర్టిపిపిలో ఆవిష్కరించారు. పరిశ్రమ పవర్ హౌస్ ప్రధాన ద్వారం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యమాన్ని విజయవంతం చేయాలని నిర్ణయించారు.

కూటమి శ్రేణులతో భూపేష్ భేటి..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: జమ్మలమడుగులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ బాధ్యులు సి.భూపేష్ రెడ్డి శనివారం ఎన్డీఏ కూటమి శ్రేణులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు పలు ప్రజల సమస్యలను ప్రస్తావించగా మరికొందరు తమ సొంత విషయాలపై భూపేష్‌తో మాట్లాడడం కనిపించింది. వారి విన్నపాలను సావధానంగా ఆలకించిన యువనేత ప్రజల సమస్యలకు సంబంధించి అధికారులతో సెల్ ఫోన్ ద్వారా మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలు, కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఈ సందర్భంగా భూపేష్ ఆరా తీశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల ద్వారా రైతులకు ఏ మేరకు ప్రయోజనం చేకూరుతుందని అడిగి తెలుసుకున్నారు.

సారా అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-ముద్దనూరు: మండల పరిధిలోని ఉప్పలూరు గ్రామానికి చెందిన కొరకుటి విజయకుమార్ అను అతను జమ్మలమడుగు రోడ్డులో శివాలయం దగ్గర బైపాస్ వద్ద సారాయి అమ్ముతుండగా అదుపు లోకి తీసుకొని అతని వద్ద 5లీటర్ల నాటు సారాయి స్వాధీన పరచుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు.

ఘనంగా మదన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-వీరబల్లి: రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు గాలివీటి విజయసాగర్ రెడ్డి (మదన్) పుట్టినరోజు సందర్భంగా స్వగృహంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు ముందుగా మాజీ ఏబీవీటి విజయభాస్కర్ రెడ్డి కుమారుని మదన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు మండల వ్యాప్తంగా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు అనంతరం కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన ఎంపీ మిథున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మరియు 13వ తేదీన మధుర రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించా మనీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మోడం మదన మోహన్ శ్రీరాముల్ రెడ్డి సర్పంచ్ నాగిరెడ్డి సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి మండల వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కళ్లార్పకుండా అపద్ధాలు చెప్పడం జగన్‌కు అలవాటే..

మొదటి పేజీ తరువాయి

ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తాము మెడికల్ కలాశాలలను నిర్మిస్తే వాటిని పూర్తి చేయకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు తాత్సారం చేస్తున్నారని చెప్పడం పూర్తిగా అవకాశమన్నారు. సొంత నియోజకవర్గంలోనే మెడికల్ కాలేజీని జగన్ పూర్తిచేయలేకపోయారని ధ్వజమెత్తారు. ?జగన్ చెప్పుకునే 17మెడికల్ కాలేజీల్లో వాస్తవానికి శంకుస్థాపన రాళ్లు, బోర్డులు తప్ప మరేమీ లేవని ఎద్దేవా చేశారు. "అసంపూర్తి భవనాలకు రంగులు పూసి ప్రజలను మోసం చేశాడు. పునాదులకే కాలేజీలను పరిమితం చేశారన్నారు. తరగతి గదులు, ల్యాబ్‌లు, బోధన సిబ్బంది లేకుండా బోర్డులు పెడితే మెడికల్ కాలేజీలు కట్టినట్లా అని ప్రశ్నించారు. కట్టడాలు పూర్తి చేసి వైద్య విద్యను యువతకు అందించాలనే లక్ష్యంతోనే పీ3 మోడల్‌ను తీసుకొచ్చామన్నారు. 2027 నాటికి కళాశాలల నిర్మాణాన్ని పూర్తి చేసి వైద్య విద్యను యువతకు అందించే లక్ష్యంతో పీ3 మోడల్‌ను అనుసరిస్తున్నామని రామగోపాల్‌రెడ్డి తెలిపారు. పులివెందుల లోని మెడికల్ కాలేజ్ నందు మీడియా సమావేశం నిర్వహించి మెడికల్ కాలేజీల నిర్మాణంపై జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."ఫుల్ టైమ్ బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని, పార్ట్ టైమ్‌గా తాడేపల్లికి వచ్చి రాష్ట్రంపై బురద జల్లే జగన్ కు ఈ రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ప్రజలను భయపెట్టి రాజకీయ లాభం పొందడమే జగన్ లక్ష్యం" అని స్పష్టం చేశారు. 17 మెడికల్ కాలేజీలు కట్టాం అని అబద్ధాలు అల్లుతున్న జగన్ రెడ్డి"వాస్తవానికి తన సొంత నియోజకవర్గంలోని మెడికల్ కాలేజీని కూడా పూర్తిచేయలేదని ఆరోపించారు. 17 మెడికల్ కాలేజీలు కట్టడానికి అయ్యే రూ.8,500కోట్లలో ఐదేళ్లలో జగన్ ఖర్చు పెట్టింది కేవలం 1,450కోట్లు మాత్రమే అన్నారు. ఈ కాలేజీల్లో బోర్డును చూసి జనం ఆహా అనుకుంటున్నారు. వీటన్నింటిలో జగన్ ఏదైనా పర్ఫెక్ట్‌గా కట్టింది మాత్రం శిలాఫలకాలే కనిపిస్తున్నాయన్నారు. ఎటువంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయలేదని తెలిపారు. తరగతి గదులు, ల్యాబ్‌లు, బోధన సిబ్బందులు ఇలా ఏమి లేకుండా కేవలం బోర్డులు పెడితే మెడికల్ కాలేజీలు నిర్మించడం అయిపోదు.. అవి పూర్తి చేసి యువతకు వైద్య విద్యను అందించాల్సి ఉందన్నారు. మీరు చేసిన పాపానికి నేడు యువతకు వైద్య విద్య దూరం అయ్యింది" అని మండిపడ్డారు. పీపీపీ మోడల్‌ను జగన్ తప్పుగా చిత్రీకరిస్తూ ప్రజల్లో భయం పుట్టిస్తున్నారన్నారు. పీపీపీ విధానం అంటే జగన్ ఎందుకు ఉలిక్కి పడుతున్నాడో అర్థం కావట్లేదన్నారు. పీపీపీ విధానంలో కళాశాల యాజమాన్య హక్కులు అంతా ప్రభుత్వానిదే. నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటివి ప్రైవేట్ భాగస్వామ్యంతో జరుగుతాయి. జీరో ప్రాఫిట్‌తో ప్రైవేట్ సంస్థలు ఈ కళాశాలలను అభివృద్ధి చేస్తాయన్నారు. కానీ జగన్ మాత్రం పుకార్ల వ్యాపారం చేస్తున్నాడు. పక్క రాష్ట్రాల్లో ఇదే పీపీపీ విధానంతో మెడికల్ కాలేజీల నిర్మాణం వేగంగా, విజయవంతంగా పూర్తయ్యాయి. మన రాష్ట్రంలో కూడా పీ3 ద్వారా మెడికల్ కాలేజీలు విజయవంతం అవుతాయనే భయంతో జగన్ వణుకుతున్నాడు. తన అబద్ధాలు ఎక్కడ బట్టబయలు అవుతాయనే భయం" అని ఎద్దేవ చేశారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్‌లతో ప్రజలను మోసం చేసే జగన్ రోజులు ముగిశాయని, ఇక ప్రజలు ఇక మోసపోరన్నారు. ప్రజా సమస్యలపై పోరాడడానికి జగన్‌కు ధైర్యం లేదన్నారు. పనికిమాలిన వారిని పరామర్శించేందుకే రాష్ట్రానికి వచ్చే పర్యాటక రాజకీయ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఎంత అబద్ధాలు చెప్పినా 2027 నాటికి మెడికల్ కాలేజీలు నిర్మించి యువతకు వైద్య విద్యను అందిస్తామని స్పష్టంచేశారు. ఇకనైనా బురద జల్లడం ఆపి అభివృద్ధికి సహకరిస్తే ప్రజలు క్షమిస్తారు" అని అన్నారు. కార్యక్రమంలో మోపురి దేవస్థానం చైర్మన్ ఓబుల్ రెడ్డి రమణారెడ్డి, మాజీ మండల కన్వీనర్ రమణారెడ్డి, కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరారెడ్డి, జయచంద్రా రెడ్డి, చలమారెడ్డి, ఓబుల్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, తాళ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి, ముచ్చుమర్రి మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

విశాలాంధ్ర-వాల్మీకిపురం: పట్టణంలోని విద్యుత్తు లైన్లతో పాటు విద్యుత్తు సబ్ స్టేషన్లో ఉన్న లోపాలను సరిచేసే నిమిత్తం శనివారం ఉదయం మండలంలో నాలుగు గంటల పాటు విద్యుత్తు సరఫరాను నిలిపి వేసి శాఖా సిబ్బందిచే సబ్టేషన్లో ఉన్న లోపాలను ఏఈ రాజశేఖర్ ఆధ్వర్యంలో సరిచేశారు. పట్టణంలోని విద్యుత్తు స్తంభాలకు అడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మలను సైతం తొలగించి విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా చేశారు. మధ్యాహ్నం 1గంటల తరువాత మండల వ్యాప్తంగా విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు. వినియోగ దారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరంతరాయ విద్యుత్తు సరఫరాను అందించా క్రమంలోనే మరమ్మత్తులు చేపట్టినట్లు ఏఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం మండల విద్యుత్తుశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మృత్యుంజయురాలు చెన్నమ్మ

విశాలాంధ్ర-వాల్మీకిపురం: ఎక్స్ప్రెస్ రైలు నుంచి కిందపడిన వివాహిత మహిళ ప్రాణాలతో బయటపడిన సంఘటన శనివారం ఉదయం వాల్మీకిపురంలోచోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ముదిగుబ్బ పంచాయతీ కురాన్లపల్లె తాండాకు చెందిన శంకర్ నాయక్ భార్య చెన్నమ్మ (47) సొంతూరు నుంచి రైలులో కుమారుడితో కలిసి తిరుపతికి బయలు దేరింది హైదరాబాదు నుంచి తిరుపతి వెళ్లే ఈ రైలు దాదాపు ఉదయం 5 గంటల సమయానికి వాల్మీకిపురం మీదుగా వెళ్తుండగా చెన్నమ్మ హఠాత్తుగా కిందపడిపోయింది. దీంతో తీవ్రగాయాలతో చెన్నమ్మ అపస్మాకరస్థితిలోకి వెళ్లిపోయింది ఉదయం 6గంటల సమయంలో వాకింగ్ వెళ్లే పాదచారులు రైలునుంచి ఎవ్వరో మహిళ కింద పడిపోయిందని గుర్తించి రైల్వేస్టేషన్ మాస్టర్కు సమాచారం అందించారు. బాధితురాలికి శరీరంతో పాటు తలకు గాయమయ్యింది. ఈ విషయాన్ని గుర్తించిన స్టేషన్ మాస్టార్ హుటాహుటిన 108కి సమాచారం అందించి బాధితురాలిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన వైద్యసేవలు అందించారు. ఈ ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన చెన్నమ్మ గంటల వ్యవధిలోనే కోలుకున్న తన కుమారుడే తనను రైలు నుంచి తోసేసాడని కంటతడి పెట్టుకుని ఆసుపత్రి నుంచి బయలుదేరి వాల్మీకిపురం నుంచి ముటగుబ్బకు ఉదయం వెళ్లే 9 గంటలు ప్యాసింజరు రైల్లో మళ్లీ సొంతూరికి పయనమై వెళ్లిపోయింది. చెన్నమ్మను చూసిన వారంతా మృత్యుంజయరాలు చెన్నమ్మ అంటూ చర్చించుకోవడం వారి వంతైంది.

టీటీడీ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-తిరుమల: టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా దేవాదాయశాఖ సెక్రట రీ హరిజవహర్ లాల్, బోర్డు సభ్యులుగా సుదర్శన్ వేణు శనివారం శ్రీవారి ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించు కున్నారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఈవో అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో భాస్కర్, అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా నేషనల్ హైవే

మొదటి పేజీ తరువాయి

పట్టడం లేదని స్థానికులు వాపోతున్నారు. కొత్త రోడ్డుపై రద్దీ సమయంలో జరగరాని ప్రమాదం జరిగినట్లయితే పదుల సంఖ్యలో మృత్యువాత పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నా, నివారణకు ఏమాత్రం అటు అధికారులు, ప్రతినిధులు చొరవ చూపడం లేదు. ఇటీవల కాలంలో ఓ భారీ వాహనం కొత్త రోడ్డుపై నాలుగు రోడ్ల కూడలి వద్ద అదుపుతప్పి డివైడర్ను ఢీకొంది. అదే వాహనం జాతీయ రహదారి పక్కగా వచ్చినట్లయితే భారీ సంఖ్యలో ప్రాణనష్టం జరిగేదని స్థానికులు చెబుతున్నారు. కావున ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి హైవే అధికారులపై ఒత్తిడి పెంచి, అప్రోచ్ రోడ్డు నిర్మించి, ప్రమాద సూచికల బోర్డు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇలాగే ప్రమాదాలు జరుగుతూ ఉంటే ప్రజలలో చైతన్యం రాక తప్పదని, ఏదో ఒకనాడు ప్రజలమే హైవేను దిగ్బంధించి పరిష్కరించేందుకు సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటామని చెప్పుకుంటున్నారు.

బహిరంగ ప్రకటన

కడప జిల్లా, బద్వేలు పోష్టు, బద్వేలు మున్సిపాలిటి, బద్వేలు మండలం, బద్వేలు టౌన్, అశోక్ నగర్ 3వ వీధి, డోర్ నెం.3-2-328 రులో నివాసము చేయు కీ॥శే॥ సగళా సుబ్బరాయుడు గారి కుమారుడు రాధాకృష్ణ మూర్తి, వయసు సుమారు 68 సం॥రం॥లు మరియు నా భార్య రాణీ ప్రమీల, వయసు సుమారు 61 సం॥రం॥లు అయిన మేము ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడము ఏమనగా... దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి మేము సర్వ సంపూర్ణ హక్కుదారులమై సర్వాధికారములతో అనుభవిస్తూ గతానికి మా దత్తు కుమారుడైన సగళా పవిత్రన్ మా చరమాంకములో మా బాగోగులు చూడగలడనే నమ్మకముతోనూ, అతని శ్రేయస్సు కోరిన్నీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని తాను మా తోటి సదరు ఇంటి యందు నివాసముంటూ బాగోగులు చూస్తాడనే దృఢ సంకల్పంతోనూ వివాహ సమయానికి తనకు కొంత స్థిరాస్తిని చూపినట్లయితే వధువు దొరుకుతుందనే సంకల్పంతో మేము జీవించి వున్నంత వరకూ మిత బాధ్యత హక్కులు కలిగి అనుభవిస్తూ మా తదనంతరం సర్వాధికారములతో అనుభవించులాగున నామమాత్రం తే.22-8-2014 దీన ఒక మిత బాధ్యత హక్కులతో కూడిన దాన శెటిల్మెంటు ఖరారును వ్రాయించి మేము చేవ్రాలు, చేగుర్తులు వేసి అతనికి సదరు పత్రమును స్వాధీనపరిచిన దరిమిళ మేము వివాహాది శుభకార్యములు చక్కగా జరిపించినప్పటికీ వివాహమైనది మొదలు మా బాగోగులు చూడక, మమ్ముల విడనాడి వేరు జీవనము చేయుచూ సదరు ఆస్తిని పరాధీనము చేయనెంచి వివిధ దుష్ప్రచారములు చేయుచున్నట్లు మాకు తెలియవచ్చినందున హితవు చెప్పినప్పటికీ మార్పు రానందున సదరు పత్రము ఇంకెంత మాత్రము అమలులో వుండుటకు ఇష్టపడక ఆనాడే రద్దుపరచడమైనది. అయితే సదరు పత్రము కేవలము అగ్రిమెంటు రూపేణ వున్నందున యావన్మంది ప్రజానీకానికి ఈ విషయము తెలియపరుచవలయుననే తలంపుతోనూ, సదరు ఆస్తిని మా పరోక్షములో పై తెల్పిన సగళా పవిత్రన్ ఏలాంటి పరాధీనములుగానీ, అన్యాక్రాంతములుగానీ చేసిన అది చెల్లనేరదనియు ఇందుమూలంగా రూఢీపరుస్తూ యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది. షెడ్యూలు: కడప డి॥, కడప రి॥డి॥, బద్వేలు సబ్ డి॥, బద్వేలు ము॥ పరిధిలోని గోపవరం మండలం, మడకలవారిపల్లె గ్రామ పొలంలోని పాత 8వ వార్డు, ప్రస్తుత 5వ వార్డు, డోర్ నెం.5-1-773 ఆర్.సి.సి. మిద్దెకు హద్దులు: తూర్పు: సందు రస్తా, దక్షిణం: బెస్తమళ్ళ వెంకటేశ్వర్లు భార్య ధనమ్మ స్థలము, పడమర: బద్వేలు-సిద్దవటం రోడ్డు, ఉత్తరం: తిరువెంగళయ్య మిద్దె. ఈ లోగ 140 చదరపు గజములు స్థలము, ఇందులోని పై తెల్పిన గృహము యావత్తు యీజిమెంటు హక్కులు సహితము, 2) కర్ణాటక రాష్ట్రం, బెంగుళూరు సిటీ, బెంగుళూరు రూరల్ డిస్ట్రిక్టు, నేల మంగళ పటే బీది నందు స్థాపించబడిన సిలికాన్ సిటిజన్స్ హౌస్ బిల్డింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (రిజి.నెం. DRB/Reg/32230/2006-07) సైట్ నెం.127 రు గల 1200 చ॥అ॥లు వైశ్యాలముతో వున్న స్థలమునకు హద్దులు: తూర్పు: 9 మీటర్లు వెడల్పుతో గల రోడ్డు, దక్షిణం: సైట్ నెం.126 రు, పడమర: సైట్ నెం. 108 రు, ఉత్తరం: సైట్ నెం. 128రు. ఈ లోగ 30X40 అడుగులు కొలతలు గల స్థలము యావత్తు యీజిమెంటు హక్కులు సహితము.

ఇట్లు,

1. (సగళా రాధాకృష్ణ మూర్తి), 2. సగళా రాణీ ప్రమీల

ఎత్తి పోతల పథకంకు వెంటనే మరమ్మతులు చేయండి

- అధికారుల నిర్లక్ష్యంతో ఇరుపయోగంగా మారిన 17కోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ - సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మండిపాటు

విశాలాంధ్ర-కలసపాడు: మండల పరిధిలోని తెల్లపాడు గ్రామ సమీపంలో ఎత్తి పోతల పథ కానికి వెంటనే మరమ్మతులు చేసి వారం లోగా చెరువులకు నీళ్లు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశా రు. శనివారం ఆయన స్థానిక సిపిఐ నాయ కులు కార్యకర్తలు రైతులతో కలిసి కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామ సమీపంలోని తెలుగు గంగ కాలువపై మరమ్మత్తులకు నో చుకోక నిరుపయోగంగా ఉన్న ఎత్తిపోతల ఎ త్తిపోతల పథమును సందర్శించారు. సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ కడప జిల్లాలో మారు మూల ప్రాంతమైన కలసపాడు మండలంలో ని తెల్లపాడు గ్రామ పంచాయతీలోని తెల్లపా డు, ఎగువతంబళ్లపల్లె, ఎగువరామాపురం గ్రామపంచాయతీల పరిధిలోని తడుకు చెరువు, తిక్కమ్మ చెరువు, మేలకుంట చెరువు, రంపకుంట చెరువు, దూలవారిపల్లె చెరువు, కొండపేట కొత్తచెరువులకు నీటిని నింపడం కోసం సుమారు 17కోట్ల రూపాయల ప్రజా ధనంతో చేపట్టిన ఎత్తిపోతల పథకం అధికా రుల నిర్లక్ష్యం కారణంగా రెండు నెలల నుంచి పనిచేయక చేయక కాలువనిండా నీళ్లు పోతున్న చెరువులలో మాత్రం చుక్కనీరు లేక

రైతులు లబోదిబోమని నెత్తినోరు కొట్టుకుంటు ంటే, మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తే వాల్సిన ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరె త్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. సుమారు 15గ్రామాలకు సంబంధించినటు వంటి రైతులు, రైతు కూలీలకు సంబంధి చిన అతి ముఖ్యమైన తాగునీరు, సాగునీరు సమస్యనే పట్టించుకోకపోవడమే కాక, లిఫ్ట్ ఇరిగేషన్ కి వెళ్లే దారిపై ఉన్న కంప చెట్లను కూడా తొలగించకపోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఎత్తి పోతల పథకం నకు సంబంధించిన ట్రాన్సా ర్మర్ కాలిపోవడంతో పాటు, మోటారు మర మ్మత్తులకు గురై రెండు నెలలు కావస్తుంటే ఇరిగేషన్ అధికారులు కానీ,ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు కానీ ఏమాత్రం స్పందించకుండా తాత్సారం చేస్తే ఇక చెరువులకు నీళ్లు ఎప్పుడు అందిస్తారు రైతులు ఎప్పుడు పైర్లు పెట్టుకుం టారు అని ఆయన ప్రశ్నించారు. ఈలోగా కా లువకు నీళ్లు నిలుపుదల చేస్తే ఈ సంవత్స రమంతా ఈ 15 గ్రామాల ప్రజలు కరువు కాటకాలతో తాగు, సాగునీటికి తీవ్ర ఇబ్బం దులు పడాల్సిన పరిస్థితి వస్తుంది.అని ఆయ న అన్నారు.కావున ప్రజలకు అత్యవసరమైన ఈ సమస్యపై అధికారులు దృష్టి సారించి వెంటనే కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు, మరమ్మతులకు గురైన మోటార్లను కూడా రిపేరు చేసి వెంటనే తడుకు చెరువు, తిక్కమ్మచెరువు, మేలకుంట చెరువు, రంప కుంట చెరువు, దూలంవారిపల్లె చెరువు, కొం డపేట కొత్తచెరువు తదితర చెరువులకు నీరు నింపి రైతులను,రైతు కూలీలను, పశు సం పదను ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పా ర్టీగా మేము డిమాండ్ చేస్తూ ఉన్నాం అని ఆయన అన్నారు. అలాకాక ఈ విషయంపై ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు స్పందించ కుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే మాత్రం రైతుల పక్షాన ఈ ప్రాంత ప్రజల పక్షాన, రైతు కూలీల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని ఆయన హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి భాస్కర్, ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి సునీల్, ఏరియా కార్యవర్గ సభ్యులు వెంకటరమణ,రవికుమార్, కేశవ,నాగరాజు, నాగేష్, జి.ఎల్. నరసింహ, రవి, జాకోబ్, మండల నాయకులు రామాపురం భాష, రమణారెడ్డి మరియు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు రైతులు రైతు కూలీలు మహిళలు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నియోజకవర్గ పరి ధిలోని గోపవరం గ్రామం నందు శ్రీ హెూ లీస్టిక్, అభిలాష్ నేత్ర వైదశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ప్రారంభించారు. ఈ మెగా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు బచ్చల వీరప్రతాప్, ప్రొద్దు టూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్, స్థానిక నాయకులు అంజి, బాలయ్య,

సుబ్బారాయుడు, డీలర్ భాస్కర్, బాషా, సుబ్బరావు, పుల్లయ్య, నాగరాజు, రాము, గంగాధర్ యాదవ్, వెంకటరాముడు, కొండయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సందర్భంగా స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వీట్ కేసరి, ఫ్రై రైస్, దాల్చ, పెరుగన్నం, పచ్చి కారం దాదాపు 1000మందికి మంచి రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని ప్రజలకు ఆయన అందజేశారు.

రాజీమార్గమే రాచ మార్గం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: వివిధ కేసులతో బాధపడుతున్న కక్షిదారులకు రాజీ మార్గమే శ్రేయస్కరమని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు జడ్జి గురుఅరవింద్ అన్నారు. శనివారం స్థానిక కోర్టు అవరణలో జాతీయలోక్ అదా లత్ కార్యక్రమాన్ని జడ్జి గురు అరవింద్ అధ్య క్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రాజీమార్గంలో ఒకే రోజులో 82 కేసులను పరిష్కరించి, ఆ కేసుల ద్వారా రూ.70.12, 910 నగదును రికవరీ చేశారు. అలాగే వివిధ కేసుల్లో, అపరాధరుసుం కింద రూ. 91,350 వచ్చినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు అంతకు మునుపు కక్షిదారులను ఉద్దేశించి

జడ్జి మాట్లాడుతూ సంవత్సరాలుగా కేసుల పేరుతో కోర్టుల చుట్టూ, పోలీసు స్టేషన్ల చుట్టూ జీవితాలను నాశనం చేసుకోవద్దని, రాజీమార్గమే రాచమార్గమని సూచించారు. పెండింగ్ కేసుల నుంచి ఉపశమనం పొంది ప్రశాంతంగా జీవించాలని జడ్జి కక్షిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు సదాశివరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవిప్రకాష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని ముడుంపాడు గ్రామం ఆరోగ్యపురం ఎం.జె. ఆర్ కాలనీలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూల అలంకరణ చేసి, స్వామి వారికి అభిషేకం చేశారు. అనంతరం నైవేద్యం సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. వచ్చిన భక్తులు స్వామివారిని, ఆంజ నేయ స్వామిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్గా మురికి నాటి శ్రీధర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నియో జకవర్గంలోని రెండవ డివిజన్ దేవుని కడపకు చెందిన మురికినాటి శ్రీధర్కు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్ట ర్గా ప్రభుత్వం నియమించిందని ఆయ న తెలిపారు నాపై నమ్మకం ఉంచి ప్రభుత్వంలో అవకాశం కల్పించిన దుకు మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి

లోకేష్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కి కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నా రు. కడపని యోజకవర్గంలో గత 35 సంవత్సరాలుగా పార్టీ కోసం అహర్ని శలు కష్టపడి పని చేసినందుకు పార్టీ గుర్తించి నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ముఖ్యమంత్రి సహాయ నిధిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్ లను తీసుకుని స్వయంగా బాధితుల నివాసాలకు వెళ్లి అప్యాయంగా పలకరించి చెక్లను అందజేసి వారిలో సంతోషాన్ని నింపారు. ఓబులవారిపల్లి మండలంలోని కొర్లకుంట గ్రామానికి చెందిన మల్లు వెంకటరెడ్డికి 40,785, శివశంకరాపురం గ్రామానికి చెందిన కటికం తులశమ్మకు 52,800,గాదెల వెంకట్రాంపురం గ్రామనికి చెందిన నందిమండలం లలితమ్మకు 42,786, గాదెల గ్రామానికి చెందిన వంగినేని రాధమ్మకు 33,332, సున్నపురాళ్లపల్లి గ్రామానికి చెందిన మునగ భాగ్యమ్మ కు 44,270, అప్పగుంటపల్లి గ్రామానికి చెందిన అనికా శ్రీనివాసులుకు 66,713,పెద్ద ఓరంపాడుకు

చెందిన సత్తులూరి దేవేంద్ర తరుపున తండ్రి నాగభూషణంకు 30,786, బోటు మీదపాలెం గ్రామానికి చెందిన కొప్పల శరణ్ తేజ తరుపున తల్లి సుగుణమ్మకు 36,739, ఓబులవారిపల్లి గ్రామానికి చెందిన నూక నికితకు 69,086, సయ్యద్ అష్రఫ్ ఆలీ కి 52,800, నూక మురళీమోహన్ రెడ్డికి 25,800 రూపాయల చెక్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొన్నాటి వాసుదేవరెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల విశ్వనాధ రెడ్డి మహేంధర్ రెడ్డి మల్లిఖార్జున రెడ్డి, నరసింహారెడ్డి, శరణ్, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ రీల్

ఘనంగా నల్లారి బ్రదర్స్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కలికిరి: మాజీ సీఎం నల్లారి కిరణ్కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్కుమార్ రెడ్డిల జన్మదిన వేడుకలను టిడిపి నాయకు లు ఘనంగా నిర్వహించారు. ధరణి హోట ల్ యజమాని పులి సత్యనారాయణ రెడ్డి ఆ ధ్వర్యంలో అభిమానులు భారీ ఎత్తున కేక్క ట్ చేశారు. నల్లారి బ్రదర్స్కు శుభాకాంక్షలు తెలిపారు. ఏటా నిర్వహించేలాగానే సేవా కార్యక్రమాల్లో భాగంగా 15మంది క్షయ వ్యాధి బాధితులకు పౌష్టికాహార కిట్స్ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, దొరబాబు రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జనార్దన్ రెడ్డి, చక్రపాణి, రమేష్, సత్యనారాయణ రెడ్డి, ధరణికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిందూ గ్రంధాల బహుకరణ

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండ లం వేల్పుల గ్రామం లింగాల పార్వతమ్మ శనివారం పులివెందుల భాగవత భక్త సమా జానికి హిందూ మత గ్రంధాలను బహుకరి ంచారు. ఆ మేరకు ఒక్కొక్కటి రెరెండేసి చొ ప్పున గ్రంధాలను భక్త సమాజం సలహాదా రులు రామిరెడ్డి నారాయణరెడ్డి, వద్దారపు ఓబయ్యలకు అందజేశారు. లింగాల గంగి రెడ్డి జ్ఞాపకార్థం ఈ గ్రంధాలను అందజేసిన ట్లు మీడియా ఇన్చార్జి యాగంటి బాలక్ష్మ స్వారెడ్డి తెలిపారు. కుటుం సభ్యులు లక్ష్మీదే వి, మల్లారెడ్డి, ఉషారాణి, వేల్పుల రాము మల్లికార్జునరెడ్డిలకు భాగవత భక్త సమాజా నికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

పారిశుధ్య చర్యలు షురూ..

విశాలాంధ్ర-వేంపల్లి: నూతనంగా ఈవో నాగభూషణంరెడ్డి రాకతో పారిశుధ్య చర్య లు షురూమనిపించాయి. గండిరోడ్డులో ము రుగునీరు రోడ్డుపై ప్రవహిస్తున్న విషయాన్ని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు షబ్బీర్ ఈవో నాగభూషణరెడ్డి దృష్టికి తీ సుకెళ్లారు. ఇందుకు స్పందించిన నాగభూ షణంరెడ్డి వెనువెంటనే అక్కడ శుభ్రం చేయి ంచారు. అదే ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్ ఫారమ్కు అడ్డుగా ఉన్న గోడలను కూడా తొలగించారు. సమస్యను ఈవో దృష్టికి తీసుకెళ్లిన వారిలో షబ్బీర్తో పాటు గోగుల మల్లికార్జున, ఆది తదితరులు ఉన్నారు.

పారిశుధ్య చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె పంచాయతీ పరిధిలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆ మ్ఆద్మీపార్టీ నాయకులు రహంతుల్లా, షఫీ, గౌస్, సమీర్లు కోరారు. ఆ మేరకు వారు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఈవో నాగభూ షణం రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

పోలేరమ్మ త్రిశూల ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందులలో 500 సంవత్సరాల కొలువైన గ్రామ దేవత పోలేరమ్మ త్రిశూల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ ఐక్యవేదిక నాయకులు పిలుపు నిచ్చారు ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఆదివారం జరిగే పోలేరమ్మ త్రిశూల ప్రతిష్ట కార్యక్రమాన్ని హిందువులంతా పెద్ద ఎత్తున పాల్గొని త్రిశూల ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమానికి పులివెందుల ప్రాంతం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాలు కడప జిల్లా వ్యాప్తంగా హిందువులంతా పాల్గొననున్నారని తెలిపారు త్రిశూల ప్రతిష్ట కార్యక్రమం ఉదయం ఎనిమిది గంటలకు అంకాలమ్మ దేవస్థానం దగ్గర బోనాలు ఎత్తుకొని పోలేరమ్మ గుడి దగ్గర సమర్పించడం జరుగుతుందని మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుందని శాకాహారులకు వాసవి కళ్యాణ మండపంలో మాంసాహారులకు మిస్సమ్మ బంగ్లా దగ్గర అన్నదాన అకౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చే భక్తులందరికీ ఏటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు ప్రసాద్, పోలేరమ్మ త్రిశూల ప్రతిష్ట కమిటీ నాయకులు వెంకటసుబ్బయ్య, దాసరి ప్రవీణ్,దాసరి కార్తీక్, జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వంగల గోవర్ధన్ రెడ్డి, హిందూ ఐక్యవేదిక కన్వీనర్ కోప్పల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు లక్ష్మయ్య, రాజశేఖర్,నవీన్ హిందూ ఐక్యవేదిక నాయకులు చదలవాడ శ్రీనివాసులు, గజ్జల గంగిరెడ్డి, వీరబోయిన ప్రసాద్, వాసుదేవ రెడ్డి, హిందూ నాయకులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర- పీలేరు: నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పీలేరు నియోజకవర్గంలో వాడవాడల ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా ఓ పండగ వాతావరణం కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా జరుపుకున్నారు.అందులో భాగంగా పీలేరు పట్టణం ప్రభుత్వాసుపత్రిలో వైద్యులతో కలిసి రోగులకు బ్రెడ్ పాలు పళ్ళు పంపిణీ చేశారు.కార్యక్రమం జిలాని, షమ అధ్యక్షతన జరిగింది. అందరి దీవెనలు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పై ఉండాలని, ఆయన ఉన్నత పదవులు చేపట్టాలని అన్నారు.

ఉల్లిపాయలు పంపిణి

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి కృషితో పీలేరు మార్కెట్ యార్డ్ లో ఉల్లిపాయలు కేజీ 10 చొప్పున 45 కేజీల బ్యాగ్ ధర 450 రూపాయలకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం కొరకు పీలేరు నియోజకవర్గ ప్రజలు లకు అందుబాటులో పీలేరు మార్కెట్ యార్డ్ లో 32 బస్తాలు దాదాపు 15 టన్నుల ఉల్లిపాయ బస్తాలను తెప్పించామని తెలిపారు ఆదివారం ఉన్నా కూడా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి అతి తక్కువ ధరతో పంపిణీ చేస్తున్నామని తెలిపారు శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఉల్లిపాయలను పంపిణీ చేశారు. అలాగే ఆదివారం సోమవారం కూడా ఉందని పీలేరు నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఘనంగా నల్లారి సోదరుల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: నియోజకవర్గ అభివృద్ధికి ప్రదాతలు నల్లారి సోదరులు అవి రాష్ట్ర కురణ కార్పొరేషన్ డైరెక్టర్, వలిగట్ల, మార్కెటుకమిటీ చైర్మన్ కోసూరి చంద్రమౌళిలు అన్నారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్కుమారెడ్డి, ఆయన సోదరుడు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్కుమార్రెడ్డి జన్మదిన వేడుకలను వాల్మీకిపురం గాంధీ సర్కిల్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ సర్పంచి రాజేంద్రచారిలతో కలిసి వారు కేకుకోసి తెదేపానాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పీలేరు నియోజకవర్గం, పూర్వపు వాయల్పాడు నియోజకవర్గంలో ఘనంగా అభివృద్ధి చేసిన నల్లారి కుటుంబం ప్రత్యేక ముద్ర వేసిందన్నారు. మండలంలోని చింతపర్తిలో తెదేపానాయకులు శేషాద్రిరెడ్డి, మాజీ విండో అధ్యక్షుడు ద్వారకనాథరెడ్డి అధ్వర్యంలో ఘనంగా వల్లారి నల్లారి సోదరుల పోట జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సురేంద్రవర్మ, కేకే, పీవీ నారాయణ, రమేష్, బొక్కసం ఆవంట్, మైనార్టీ నాయకులు సయ్యద్బాషా, కొనైటు వైటు బాబు, కొనైటు సయ్యద్బాషా, న్యాయవాది రమణ, దామురెడ్డి, డిష్ బ్రదర్స్, చింతపర్తి నాయకులు కేవిరెడ్డి కాంతరాజులపెట్టి కాంతర్వా ట్టి ఆదినారాయణ, శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. 'కృసం రామకృష్ణ, మురలి, ఆనంద్ మైనార్టీ నాయకులు సయ్యద్ బాషా, కోవేట్ బాబు, కోవేట్ సైద్ బాషా, న్యాయవాది రమణ, దాము రెడ్డి, డిష్ బ్రదర్స్, చింతపర్తి నాయకులు కెవి రెడ్డి, కాంతరాజుల శెట్టి, కువైట్ ఆదినారాయణ, శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ హైస్కూల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలోని మోచంపేట ఉర్దూ స్కూల్ , సాలె నాగయ్య వీధిలోని ఉర్దూ హైస్కూల్ ను కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి శనివారం పరిశీలించారు. గతంలో ప్రజా దర్బార్ లో మోచంపేట ఉర్దూ స్కూల్లో క్లాస్‌రూమ్ పరిస్థితులు సరిగా లేవని, ఫ్లోరింగ్ మరియు పెయింటింగ్ పనులు అవసరమని పాఠశాల హెడ్ మిసెస్ వివరించిన నేపథ్యంలో, ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి స్వయంగా పాఠశాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఆ తరువాత పి-4 మోడల్ కింద రాష్ట్ర మైనారిటీ వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ జిలాని సహకారంతో అవసరమైన పనులను పూర్తి చేయించారు. ఈ సహకారం పట్ల కృతజ్ఞతగా, పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలను గుర్తిస్తూ మాధవి డాక్టర్ జిలాని ని సన్మానించారు.అదేవిధంగా, అగాడి గ్రామంలోని ఎర్రబడి ఎంపీపీ స్కూల్‌లో పి-4 మోడల్ కింద సుభాష్ ఆధ్వర్యంలో గ్రౌండ్‌లో గ్రావెల్ పనులు మరియు సంఘ నజీరుద్దీన్ సీసీ కెమెరాలు నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా మాధవి మిగిలిన అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్ తో చర్చించి, అవి త్వరగా పూర్తయ్యేలా ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని, మాధవి గారి చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్సూర్ అహ్మద్, జిలాని భాష, రెడ్డయ్య యాదవ్, హెచ్‌ఎం జబిబుల్లా,అధ్యాపకులు జుబేర్ అహ్మద్, ఖలీముల్లా, స్కూల్ సూపర్వైజర్ ఫరూక్ అహ్మద్, డి ఈ నాయక్, ఏ ఈ చంద్రశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగసుబ్బయ్య, సచివాలయ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

తెదేపా వాసు, విప్ మాధవిల ఏకపక్ష నిర్ణయాలు తగదు

బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డిలు కూటమి ధర్మానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు జింగిటి వెంకట సుబ్బారెడ్డి అన్నారు. శనివారం నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి, మాధవి రెడ్డిల ఏకపక్ష నిర్ణయాలను తాము ఖండిస్తున్నామన్నారు. ఇటీవల రిమ్స్ లో డైరెక్టర్ల నియామక విషయంలో బిజెపి, జనసేన వారికి సమాచారం లేదన్నారు.వారిద్దరికి నచ్చిన వాళ్ళకే డైరెక్టర్ పదవులు ఇవ్వడం సమంజసం కాదన్నారు. కడప జిల్లాలో కడప,మైదుకూరు నియోజకవర్గాలలో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ల దృష్టికి తీసుకెళుతున్నామని చెప్పారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బిజెపికి చెందిన సత్యకుమార్ ఉన్నారని చెప్పారు. అయినప్పటికీ కడపలోని రిమ్స్‌లో అన్ని వ్యవహారాల్లో ,అధికారిక కార్యక్రమాల్లో వాసు, మాధవి రెడ్డి పాల్గొంటున్నారన్నారు.గతంలో ప్రారంభోత్సవాలు కూడా చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వస్తున్నట్లు వారికి సమాచారం ఇస్తే తాము అందుబాటులో లేమని తెలియజేస్తున్నట్లు చెప్పారు. కూటమి లోని తెలుగుదేశం, జనసేన, బిజెపిలు కలిసికట్టుగా ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయస్థాయిలో ప్రధాని మోదీ కూటమి నేతలను కలుపుకొని వెళ్తున్నారని చెప్పారు. అలాగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలోను సీఎం చంద్రబాబు కూటమి నేతలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కానీ కడపలో తమను సంప్రదించకుండానే వారిద్దరూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సమంజసం కాదన్నారు.తాము కూటమి ధర్మం పాటిస్తూ సంయమనం పాటిస్తు న్నామని తెలిపారు.ఇదే విధంగా కొనసాగితే కూటమి మధ్య సఖ్యత కొరవడుతుందన్నారు. ఇప్పటికైనా బిజెపి,జనసేన లను కలుపుకొని వెళ్లాలని టిడిపి జిల్లా అధ్యక్షులు వాసు,ఎమ్మెల్యే మాధవ రెడ్డి లకు సూచిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ నాయుడు,లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు: మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పీలేరు నియోజకవర్గం లోని వాడ, వాడ లా వైసీపీనాయకులు ఘనంగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.. వాల్మీకిపురంలోని చింతల రామచంద్రా రెడ్డి స్వగృహంలోనియోజకవర్గం లోని వైసీపీ నేతలు, శ్రేణులు, చింతల అభిమానులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. చింతల రామచంద్రా రెడ్డి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బకాయిలు విడుదల చేయాలి: యుటీఎఫ్

విశాలాంధ్ర - పీలేరు : ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని యుటీఎఫ్ యుటిఎఫ్ కార్యదర్శిల సమావేశం పీలేరులో జిల్లా అధ్యక్షులు హరిబాబుతెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యారంగంలో అనేక సమస్యలు పేరుకుపోయాయని వాటిని వెంటనే పరిష్కరించాలని విద్యాశాఖ మాత్యులు శాఖకు సంబంధించిన అంశాల పైన శ్రద్ధ చూపడం లేదని తెలియజేశారు ఉపాధ్యాయుల పట్ల శ్రద్ధ చూపి వారి సమస్యలను పరిష్కరిచాల అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్ భాషా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థికబకాయలు పేరుకుపోయాయని ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధి కలిగి వాటి పట్ల ప్రవర్తించడం లేదని అన్నారు ఇప్పటికైనా ఉద్యోగులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఉద్యోగులకు పిఆర్సి బకాయిలు నాలుగు డీఏలు అరియర్స్ చెల్లించాలని 2022 పెట్టినటువంటి సంపాదిత సెలవు వారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ అనేక రకమైన సమస్యలు పేరుకుపోయాయని నాడు నేడు పనులు ఎక్కడివి అక్కడ ఆగిపోయాయని వాటిని పూర్తి చేయాలని కోరారుఈ సమావేశంలోయుటిఎఫ్ రణభేరి గోడ పత్రిక ఆవిష్కరించడం జరిగింది ఈనెల 15వ తేదీన ప్రారంభం కానున్న యుటిఫ్ఆర్థిక బకాయిల కోసం తలపెట్టిన పోరాట కార్యక్రమం రణభేరి బైక్ ర్యాలీలో ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారురాష్ట్ర కౌన్సిలర్ సదాశివరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధ నేతల ఉపయోగించు కోవడం ఎంతవరకు సమంజసమని, ఉపాధ్యాయులకు యాపుల నుంచి విముక్తి కలిగించాలని కోరారు. జిల్లా ట్రెజరర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ డీఎస్సీలో సెలెక్ట్ అయిన వారికి వెంటనే నియామకాలను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆదినారాయణ సుధాకర్ నాయుడు అక్రమ భాష దావుద్దీన్ సురేందర్ రెడ్డి రమణమూర్తి శ్రీధర్ రెడ్డి, మండల నాయకులు సుధాకర్ వేణుగోపాల్ విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

ఉత్సవంలా ఎమ్మెల్యే జన్యదిన వేడుకలు

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వాడ వాడలా పండగ వాతావంణంలా జరిగాయి.అందులో భాగంగా పీలేరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు మహిళలు, నల్లారి అభిమానుల మధ్య కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టి నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ, ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అందరికి అండగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, శ్రేణులు, అనుబంధ సంఘాలు మహిళలు కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

అవినీతి రహిత సమాజ నిర్మాణమే అందరి లక్ష్యం కావాలి

విశాలాంధ్ర-మదనపల్లె: అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దామని, అవినీతి అధికారులను నిలదీద్దామని యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులు సైద్ మీర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బైపాస్ రోడ్డులో ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్ నందు యాంటీ క్రైమ్ బ్యూరో అఫ్ ఇండియా ఛలో మదనపల్లి బహిరంగ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు అన్నిరంగాల్లో అవినీతి పెచ్చుమిరిపోయిందని, దీనిపై తాము రాజీలేని పోరాటం సాగిస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యంగా వృత్తి, ఉద్యోగ, వ్యాపార, వాణి జ్య వర్గాలలో అవినీతికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. అవినీతిపై అనేక విధాలుగా పోరాటం సాగించడంతో పాటు, కోర్టులో కేసులు వేయడం జరిగిందని గుర్తుచేశారు. మరికొందరిపై హైకోర్టులో కేసులు వేశామన్నారు. ఏపిని అవినీతి నిరోధక రాష్ట్రంగా తీర్చిదిద్దడమే యాంటీ క్రైమ్ బ్యూరో అఫ్ ఇండియా లక్ష్యమని వెల్లడించారు. ఇందులో భాగంగానే ఛలో మదనపల్లి కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఇప్పటి వరకు 1,040 మంది అవినీతి అధికారులను గుర్తించడం జరిగిందని తద్వారా రూ.77,850 కోట్లు అవినీతి జరిగిందని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయిని తెలిపారు. ఈ విషయాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు. అయితే అవినీతిని వెలికితీసే క్రమంలో తనపై కొన్ని వ్యవస్థలు అనేక రకాల దాడులు చేయడమే కాకుండా కేసులు నమోదు చేశారని గుర్తుచేశారు. కాగా అవినీతి అధికారులను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అవినీతిపరుల నుండి కోట్లాది రూపాయలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారం చేయడం సుసాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.హెచ్.ఆర్.పిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ, హజరత్ హాఫిజ్ ఒఖారి మహమ్మద్, హైకోర్టు న్యాయ వాది జె.మనోజ్ కుమార్, రాయలసీమ ఎస్సి ఎస్టీ మహిళా సంఘం అధ్యక్షురాలు విజయ కుమారి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కె.హనుమంతు పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ప్రత్యేక పరిశ్రమ పర్యటనలో భాగంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రీసెర్చ్ ల్యాబ్‌కు బి.టెక్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు బి.టెక్ మెకానికల్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు ఇండస్ట్రియల్ విసిట్‌లో భాగంగా ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తిరుపతి లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రీసెర్చ్ ల్యాబ్ కు ప్రత్యేక పరిశ్రమ పర్యటన నిర్వహించారు. కార్యక్రమంలో పర్యటనలో భాగంగా ఐ ఐ టి ప్రొఫెసర్ డాక్టర్ మామిళ్ళ రవి శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరికరాలు, డిజైన్ మరియు మాన్యుఫాక్చరింగ్ ప్రక్రియలు, రోబోటిక్స్, ఆటోమేషన్ టెక్నాలజీలు, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ టెస్టింగ్ పద్ధతులు, 3డి ప్రింటింగ్ టెక్నాలజీ, అలాగే సిములేషన్ మరియు రీసెర్చ్ ప్రాజెక్టుల నిర్వహణపై ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించారు. విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ చాలా ముఖ్యమని, పరిశ్రమలను సందర్శించడం ద్వారా అక్కడ జరిగే ఆధునిక పరిశోధనలపై అవగాహన పొందగలరని అన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పరిశోధనలకు కావలసిన ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని, విద్యార్థులు వాటిని అందిపుచ్చుకోవాలని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు తిరుపతి నిపుణులతో అక్కడ జరుగుతున్న ప్రాజెక్టులు, ఇండస్ట్రీ-అకాడమిక్ కలబోత అవకాశాలు, భవిష్యత్ పరిశోధన దిశలు, ఇంటర్న్‌షిప్‌లు, హైఎండ్ టెక్నాలజీ శిక్షణ అవకాశాల గురించి సమగ్ర అవగాహన పొందారు. పరిశోధనశాలలో జరుగుతున్న ఆధునిక ప్రయోగాలు, డెమోన్స్ట్రేషన్లు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని, జిజ్ఞాసను కలిగించాయి. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ కోఆర్డినేటర్స్ పి.రాజేష్, డాక్టర్ రూప శ్రీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఆర్పీలపై రుద్దడం మానుకోవాలి: ఏఐటీయుసీ

విశాలాంధ్ర-కడప రూరల్: పియం సూర్యఘర్ సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఆర్పిలు ఒక్కొక్కరు 100 కనెక్షన్లు తప్పనిసరిగా దరఖాస్తులు చేయించాలని మెప్మా అధికారులు ఒత్తిడి తీసుకురావడం మానుకోవాలని ఆర్పిల అసోసియేషన్ ఏఐటియుసి గౌరవాధ్యక్షులు కేసి.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ మెప్మాలోని రాష్ట్రస్థాయి అధికారులు సూర్యఘర్ సోలార్ విద్యుత్తు ప్రాజెక్టుపై కన్ను వేసి డొల్ల కంపెనీ "నెడ్ క్యాబ్" మాస్కులు తయారు చేసే సోలార్ విద్యుత్ ఉత్పత్తి రంగంలో కనీస అనుభవం లేదు ఉత్పత్తి అమ్మకాలలో ఎలాంటి పరిచయము లేని కంపెనీ సోలార్ పవర్ గురించి ప్రజలకు ప్రత్యేకించి స్వయం సహాయక సంఘాలకు అవగాహన కలిగించగలదని రాష్ట్రవ్యాప్తంగా నిరసన వెల్లువెత్తుతున్న సమయంలో జిల్లాలోని మెప్మా అధికారులు ఆర్పీలపై ఒత్తిడి తీసుకురావడం వెనుక పలు అనుమానాలకు దారితీస్తున్నదని అన్నారు. సోలార్ విద్యుత్ కనెక్షన్ల పై రాష్ట్ర ప్రభుత్వం నుంచి మెప్మా అధికారులకు ఏమైనా ఆదేశాలు వచ్చింటే బహిర్గతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే స్వయం సంఘాల్లోని మహిళలకు ఆన్లైన్ బుకింగ్ పేరిట పసుపు కారంపొడి తదితర వస్తువులు ఆన్లైన్లో ఆర్ పిలు సూచన మేర బుకింగ్ చేసిన సమయానికి రాలేదని డ్వాక్రా గ్రూపుల నుంచి ఆర్పీలు చివాట్లు తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హరితహారం, పట్టణ ప్రగతి, స్వచ్ఛ సర్వేక్షన్, అనాథ పిల్లల సర్వే, అనేక ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆర్పీలు పనిచేస్తున్నప్పటికీ వారికి తగిన గుర్తింపు వేతనాలు అందడం లేదన్నారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా ఎదిగేందుకు ఆర్పీలు నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారని ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ ప్రభుత్వం ఇచ్చే సర్వేలను భాగస్వామ్యం పంచుకుంటూ ప్రతి ఒక ప్రభుత్వ పథకాన్ని అర్హులకు అందించడంలో మెప్మా ఆర్పీలు కృషి చేస్తున్నారని కానీ శ్రమకు తగిన ఫలితం రావడం లేదన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు పి.సుబ్బరాయుడు నాయకులు సునీల్ పాల్గొన్నారు.

ఘనంగా కిషోర్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి నిమ్మనపల్లి రోడ్డు క్రాస్ రోడ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బర్తడే వేడుకలను రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జె వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కిషోర్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషించడంలో కిషోర్ కుమార్ రెడ్డి అందరికీ ఆదర్శప్రాయుడని అన్నమయ్య జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఉనికి ప్రశ్నార్థకమైనప్పుడు తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ధైర్యంగా ప్రజలకు తీసుకెళ్లాడని కొనియాడారు. కలియుగ దైవం వెంకటేశ్వరుడు వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు ప్రసాదించి భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందే విధంగా ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో అన్వర్ భాష రామచంద్ర నాయుడు మహేష్ రెడ్డి నరసింహారెడ్డి మల్లికార్జున వేణు శివకృష్ణ శివారెడ్డి గండికోట గణేష్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్‌లో కేంద్ర మంత్రి రామ్ దాస్ అత్వాలే ఏపిలో పర్యటన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కేంద్ర మంత్రి రామ్ దాసు అత్వాలే అక్టోబర్ 4, 5, 6 తేదీల్లో ఏపిలో పర్యటించ నున్నారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అత్వాలే) జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ అన్నారు. శనివారం కడప ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల శివ సాయి రెసిడెన్సియల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ ఎన్డీయే కూటమి భాగస్వామిగా ప్రధాని నరేంద్ర మోడీ మంత్రి వర్గంలో మూడవ సారి కొనసాగుతున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ముందుగా తిరుపతి, తిరుమల దేవస్థానాన్ని సందర్శించ నున్నారని అక్కడ ఆయనకు ఘనంగా సన్మానం జరుగుతుందని చెప్పారు. భారత దేశంలో ప్రతి లక్ష మందిలో 5 వేల మందికి వినికిడి శక్తి తగ్గి చెవిటి వారు అవుతు న్నారని చెప్పారు. ఇందులో బాగం గా ఏపి సిఎం చంద్రబాబు ఆద్వర్యంలో మంగళగిరి లోని సికే ఫంక్షన్ హాలులో మంత్రి అత్వాలే చేతులు మీదుగా వినికిడి యంత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొని పర్యటనను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఆ పార్టీ సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ ఎన్ డి అజయ్ ప్రసన్న, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో పేద, మధ్య తరగతి విద్యార్థుల ఆశలు ఖననం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: రాష్ట్రం లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేద, మధ్య తరగతి విద్యార్థులకు శాపంగా మారిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్ అన్నారు. శనివారం నగరంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఐదో డివిజన్ అశోక్ నగర్ లో జరిగింది. అక్కడ వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ సయ్యద్ గౌస్ పీర్, జిల్లా ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్ మాట్లాడుతూ తొమ్మిదవ రోజు ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం నిర్విరామంగా జరుగుతుందని తెలియజేయడంతో పాటు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ పేద, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలి పెట్టని అన్నారు. ఈ ప్రైవేటీకరణతో దేశ ప్రగతి ముందుకు సాగదని ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని హితవు పలికాడు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ ఇంచార్జ్ ఫజలుల్లా, మిగతా ఇన్చార్జులు దాసరి శ్రీనివాసులు, శివ పాల్గొన్నారు.

అవధూత ఆదినారాయణ స్వామి ఆశ్రమంలో

ధర్మసభను ఏర్పాటు చేసి ప్రజలను రక్షించండి

విశాలాంధ్ర-మదనపల్లె: మొలకల చెరువు మండలం వేపూరు కోట గ్రామం నందు గత 28 సంవత్సరాలుగా ప్రజలు సుభిక్షంగా ఉండటానికి యజ్ఞ యాగాలు నిర్వహించి ప్రజల కోసమే తమ జీవితాలను త్యాగం చేశామని అవధూత వెంకటసుబ్బారెడ్డి స్పష్టం చేశారు. శనివారం మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఈ మేరకు పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 సంవత్సరాల క్రితం వారి గురువైన ఆదినారాయణ స్వామి ఆదేశాలచే తను ఆశ్రమం నెలకొల్పానని ఆయన ఆజ్ఞ ప్రకారమే యజ్ఞ యాగాలు ఎన్నో నిర్వహించి ప్రజలకు కలిగే విపత్కర పరిస్థితులను అడ్డుకున్నామన్నారు. దానితోపాటు నిత్యాన్నదానం ఏర్పాటుచేసి లక్షల మందికి కడుపునింపామన్నారు. ముఖ్యంగా కరోనా రక్కసి సమయంలో స్వయంగా భోజనాలు చేసుకుని మదనపల్లి పట్టణమంతా తిరుగుతూ ఎందరికో ఆకలి తీర్చమన్నారు. ఎటువంటి లావాపేక్ష లేకుండా ప్రజా సంక్షేమమే పరమావధిగా నిత్యం పాటుపడు తున్నామని అన్నారు. తమ ఆశ్రమాన్ని నమ్మి ఎందరికో నయం కాని జబ్బులు నయం చేసుకున్నారని, రాబోవు తరాలకు కీడు జరగనుందని దాన్ని నివారణకు ధర్మ సభ ఏర్పాటు చేస్తే తాము ముందుండి యజ్ఞ యాగాలు నిర్వహించి ప్రజలకు మేలు చేకూరుస్తామని తెలియజేశారు. దీనికి అయ్యే ఖర్చును కూడా తామే భరిస్తామని పాలకులు ధర్మసభ ఏర్పాటుకు ముందుకు రావాలని అభ్యర్థించారు.

విస్తృతంగా వాహనాలు తనిఖీ చేసిన సీఐ బాబు

విశాలాంధ్ర-సిద్ధవటం : కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట తనిఖీ కేంద్రం సమీపాన శనివారం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ బాబు శనివారం మాట్లాడుతూ కడప ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో కడప డిఎస్పి వెంకటేశ్వర్లు సూచన మేరకు కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట ఫారెస్ట్ తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టగా ద్విచక్ర వాహదారుల పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనదారులకు ఒక్కో ద్విచక్ర వాహనానికి 185, రూ చొప్పున ఫైన్ వేశామని తెలిపారు. వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం, ఒంటిమిట్ట పోలీసులు పాల్గొన్నారు.

లచ్చుమర్రివారిపల్లి సమీపంలో
కాల్వలోకి దూసుకెళ్లిన కారు

- ఆరుగురికి గాయాలు
- పెళ్లి చూపులకు వెళ్తుండగా ఘటన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండల పరిధిలోని లచ్చుమర్రివారిపల్లి (పులివెందుల-ముద్దనూరు రోడ్డు) సమీపంలో ఓ వాహనం కాల్వలోకి దూసుకెళ్లిన ఘటన శనివారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో సుమారు ఆరు మందికి గాయాలయ్యాయి. వైద్యచికిత్స కోసం క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పెళ్లిచూపులకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సత్యసాయి జిల్లా కదిరి మండలం పట్నం పంచాయతీ ఏటిగడ్డ తాండ నుంచి పెళ్లి బృందం స్కార్పియోలో జమ్మలమడుగు నియోజకవర్గం తాండాకి బయలుదేరింది. పులివెందుల పట్టణం దాటి లచ్చుమర్రివారిపల్లి సమీపంలోని రాయలాపురం వద్దకు రాగానే అక్కడే ఉన్న కాల్వలోకి వెళ్లింది. ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి వాహనం అదుపుతప్పడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కిరణ్, శ్రీనివాసనాయక్, నారాయణ స్వామి, చంద్రానాయక్, రమేష్‌నాయక్, మహేంద్ర బాబు లకు గాయాలయ్యాయి. వీరిలో ఇరువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

చిన్నపాటి వర్షానికే
కుంగుతున్న నేషనల్ హైవే రోడ్డు

- పర్యవేక్షణ అధికారులపై చర్యలు తీసుకోవాలి
- రోడ్డు పనులు నిర్వహిస్తున్న కన్‌స్ట్రక్షన్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలి
- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ డిమాండ్

విశాలాంధ్ర-కడప: చిన్నపాటి వర్షానికి నేషనల్ హైవే రోడ్డు చీలిపోతున్నాయని ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ కార్యకర్తలతో నేషనల్ హైవే రోడ్డును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 130 కోట్లతో ప్రతిష్టాత్మకంగా నేషనల్ హైవే రోడ్డు పనులను ప్రభుత్వం చేపట్టిందని ఈ పనులను నిర్వహిస్తున్న ఓ ప్రైవేటు కన్స్ట్రక్షన్ కంపెనీ నాసిరకంగా రోడ్డు పనులు నిర్వహిస్తున్నారని. చిన్నపాటి వర్షానికి రోడ్డు అక్కడక్కడ దెబ్బ తిన్నాయని భవిష్యత్తులో పెద్ద వర్షాలు వస్తే ఈ రోడ్డు పూర్తిగా దెబ్బతింటుందని వారన్నారు. పనులను పర్యవేక్షించాల్సిన ఏఈ డీఈలు కళ్ళుండి గుడ్డి వాళ్ళగా వ్యవహరించడం దారుణం ఉన్నారు. ఈమధ్య కాలంలో పనులు మొదలు పెట్టినప్పుడు నుండి చాలామంది ప్రయాణికుల చనిపోయారని పనులు జరిగే ప్రాంతంలో ప్రమాద హెచ్చరికలు పాటించకుండా పోవడం వల్ల ఈ ప్రమాదాలు జరిగాయని. ప్రమాదాలు జరిగిన తర్వాత అప్పుడు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తారే తప్పితే ముందుగా ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసే పరిస్థితి ఆ కంపెనీ యాజమాన్యానికి లేదని వారు అన్నారు. అనేక సందర్భాలలో రెవెన్యూ అధికారుల దృష్టికి సమస్యలు తీసుకుపోయామని వారన్నారు. కన్స్ట్రక్షన్ కంపెనీని బ్లాక్‌లిస్టులో పెట్టి వెంటనే పనులు ఆపాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కంపెనీలతో పని చేస్తే ప్రభుత్వాలకు చెడ్డ పేరు తప్ప. ప్రజాధనం దుర్వినియోగం తప్ప మరొకటి ఉండదని వారు అన్నారు. వెంటనే కన్స్ట్రక్షన్ కంపెనీ పై చర్యలు తీసుకోకపోతే ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రాంప్రసాద్ సురేష్ హరికృష్ణ వంశీ జగన్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో 'స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్'

విశాలాంధ్ర-కడప: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.నాగరాజు ఛాంబర్ నందు "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ "కార్యక్రమముపై ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. మహిళలు మరియు పిల్లల ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపితం చేయుటకు "స్వస్త్ నారీ సశక్త్ పరివార్అభియాన్" కార్యక్రమము ఈనెల 17-09-2025వ తేదీ నుండి 02.10.2025 తేదీ వరకు జరగబోయే కార్యక్రమంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఇల్లు, సమాజము మరియు సాధికారత మెరుగుపడుతుందని ప్రభుత్వము ఈ కార్యక్రమమును ప్రారంభించబోతున్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో, విలేజ్ హెల్త్ క్లినిక్‌లో మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో 474 వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగినదని శిబిరాలలో స్పెషలిస్ట్ డాక్టర్లతో మహిళలకు మరియు పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, సిడి స్క్రీనింగ్, క్యాన్సర్ స్క్రీనింగ్, మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, రక్తహీనత స్క్రీనింగ్, టిబి. స్క్రీనింగ్ మరియు ఋతు శుభ్రత, అభఐడి, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (పిఎంజె), ప్రధాన మంత్రి వందన యోజన (పిఎంవివివై) పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, కావున ప్రజలందరూ ఈ ప్రత్యేక వైద్య శిబిరాలలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేపించుకోవాలని మీ డియా ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. ఉమా ఉమామహేశ్వర్ కుమార్, డిఐఓ, డాక్టర్. రవి బాబు, డిఎల్ఏటిఓ, డాక్టర్.రమేష్. ఆర్బియేస్కె, మనోరమ డిఎంఓ, భారతి డెమో, ఖాజా, ఏపీడమాలజిస్ట్, కుమారి హెచ్ఇఓ పాల్గొన్నారు.

కడప రిమ్స్‌ను అభివృద్ధి దిశగా తీసుకెళ్లండి

- కడప రిమ్స్ అధికారులకు డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్ దిశా నిర్దేశం

విశాలాంధ్ర-కడప: వైయస్సార్ జిల్లా కడప నగర శివార్లలో ఉన్న ప్రభుత్వ సర్వజన వైద్య కళాశాల (రిమ్స్) అభివృద్ధికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి.చంద్రశేఖర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శనివారం ఆయన కడప రిమ్స్ ను సందర్శించారు. అన్ని విభాగాల హెచ్ఓడీలతో సమావేశమయ్యారు. రిమ్స్ వైద్య కళాశాల చాలా విస్తీర్ణంగా ఉందని, ఆవరణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి జరగాలని తెలియజేశారు. వైద్య కళాశాల గెస్ట్ హౌస్, కాలేజీ క్యాంటీన్, కళాశాల ఆడిటోరియం, ప్లే గ్రౌండ్ను త్వరలో ఏర్పాటు చేసేటట్లు దిశానిర్దేశం చేశారు. ఆ తర్వాత పీజీ యూజీ వైద్య విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. వైద్య విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఏపీఎంఎస్ఐడిసి అధికారులను పిలిపించి ఆడిటోరియం పనులు త్వరగా జరపాలని ఆదేశించారు. వైద్య విద్యార్థులను కాలేజ్ డే, ఇతర ఫంక్షన్లను ఎలా జరుపుకుంటున్నారని అడగగా వారు బయట ప్రాంతాలను బుక్ చేసుకొని వేడుకలు జరుపుకుంటున్నామని వీసీ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే రిమ్స్ ఆడిటోరియం పనులపై దృష్టి సారించాలని ఆరు నెలల్లో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జమున, జిజిహెచ్ సూపరెంటెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ విజయభాస్కర్ రెడ్డి, అన్ని విభాగాల హెచ్వోడీలు, వైద్యులు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

మదనపల్లె జిల్లా ఏర్పాటు పైన స్పష్టమైన ప్రకటన చేయాలి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె జిల్లా ఏర్పాటు పైన స్పష్టమైన ప్రకటన చేయాలని మదనపల్లె జిల్లా సాధన ఉద్యమకారులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మదనపల్లె జిల్లా ఉద్యమకారుల అత్యవసర సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో భాగంగా మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి వైసిపి ప్రభుత్వం తన ఇష్టానుసారంగా చేసిన జిల్లాల పునర్విభజనను ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మదనపల్లె జిల్లా చేస్తామని హామీ ఇచ్చారని, ఈ విషయం ప్రజలందరికీ తెలుసునని మదనపల్లె జిల్లా సాధన ఉద్యమకారులు గుర్తు చేశారు. మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటైనప్పటి నుంచి మదనపల్లికి ఒక్కసారి కూడా ఉప సంఘం అధికారికంగా రాలేదని, కనీసం తమ అభిప్రాయాలను తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అనుకూల పత్రికలో కూడా కొత్త జిల్లాలపై కసరత్తు అని వచ్చిన ఆర్టికల్ లో కూడా ఎక్కడా మదనపల్లె జిల్లా ప్రస్తావన లేదని, జిల్లా ప్రతిపాదన ఉంటుందో లేదన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. మార్కాపురం, అమరావతి, రంపచోడవరం కేంద్రంగా జిల్లాల ప్రతిపాదన జరుగుతున్నట్టుగా తెలుస్తుందే కానీ మదనపల్లి జిల్లా ఏర్పాటు పై అడుగులు పడుతున్నట్లుగా కనిపించట్లేదని అనుమానం వ్యక్తం చేశారు. జరుగుతున్న పరిణామాలపై ఎమ్మెల్యే చొరవ చూపి మదనపల్లి జిల్లా ఆకాంక్షను నెరవేరేలా చూడాలని, అది వారి బాధ్యత అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిసికె పార్టీ బాస్ అధ్యక్షులు పిటిఎం శివ ప్రసాద్, సిపిఐ నాయకులు కృష్ణప్ప, మురళి, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు ఎస్కే. భాషా, టౌన్ మైనార్టీ నాయకులు మహబూబ్ పీర్, కాసిం వలి, బీసీ సంఘం నాయకులు జయశంకర్, గిన్నెల మనోహర్ రెడ్డి, బాస్ నాయకులు తలారి కృష్ణ, రవి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సాధువుపై ఇద్దరు వ్యక్తులు దాడి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల పరిధిలో నందిపల్లె సమీపంలో ఉన్న గంగమ్మ గుడి వద్ద సాయంత్రం చోటుచేసుకున్న ఓ హృదయ విదారక ఘటన స్థానికులను కుదిపేసింది. ఆలయ ప్రాంగణంలో రాత్రులు గడుపుతూ బిక్షాటన ద్వారా జీవనాన్ని సాగించే ఒక వృద్ధ సాధువు, (చిన్నప్ప)ను గంగమ్మ ఆలయం పరిసరాల్లో సాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తూ తిరుగుతున్న ఒక మహిళతో పాటు మరో వ్యక్తి గమనించి "ఆలయ పవిత్రతను ఇలాంటి అసాంఘిక చర్యలతో చెడగొట్టవద్దు మీరు ఆలయ పరిసరాల్లోకి రాకూడదు" అని మందలించాడు. అయితే ఆ మాటలు నచ్చని ఆ మహిళ మరొక వ్యక్తి, కోపంతో ఆగ్రహావేశానికి గురై, సాధువుపై దాడి చేసి అక్కడికక్కడే పడేసి వెళ్లిపోయారు. తీవ్ర నొప్పులతో తల్లడిల్లుతున్న వృద్ధుడిని ఆ మార్గంలో వెళ్తున్న వాహనదారులు గమనించి వెంటనే 108 అంబులెన్స్ ద్వారా రాత్రి 9 గంటల సమయంలో సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రి నుంచి తిరిగి వచ్చిన సాధువు కన్నీటి పర్యంతమై తన వేదనను వ్యక్తం చేస్తూ దాడి సమయంలో నా పక్కటెముకలు విరిగిపోయాయి. దయగల మహానుభావులు ఎవరైనా నా పరిస్థితిని గుర్తించి వైద్యం చేయించగలరా? అని ఆర్తనాదం చేశాడు.

దళితులను దగా చేయొద్దు

ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ మాదిగ

విశాలాంధ్ర-చెన్నూరు: తక్కువ కులం వారమని చిన్నచూపు చూస్తే సహించేది లేదని మమ్మల్ని దగా చేయవద్దు అని దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, కమలాపురం నియోజకవర్గ ఇనఃచార్జి నరసింహ మాదిగ అన్నారు. శనివారం చెన్నూరులోని పోలీసు స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నరసింహ మాదిగ మాట్లాడుతూ దళితులకు తెలియదని వారిని దగా చేయవద్దన్నారు. ఎవరు అడ్డురారన్న వివక్షతోనే దాడి చేశారని దైవ కార్యాలు చేసుకుంటే తప్పేంటని ఆయన అన్నారు. ఏదైనా తప్పు చేసి ఉంటే దండించాలే కానీ దాడిచేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. దళితులపై దాడి చేసిన వారు బయట తిరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని ఉన్నతాధికారులు స్పందించి దళితులపై దాడి చేసిన వారిని శిక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వల్లూరు మండల అధ్యక్షుడు సురేష్‌మాదిగ, చెన్నూరు మండల అధ్యక్షుడు రాంబాబు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకుల పాఠశాల పాత భవనానికి మరమ్మతు చేసి
పాఠశాలను పునఃప్రారంభిస్తాం

గురుకుల పాఠశాల జిల్లా అధికారి ఉదయ్ శ్రీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల కేంద్రము పరిధిలో ఉన్న పాత అంబేద్కర్ గురుకుల పాఠశాలను భవనాన్ని మరమ్మతులు పనులు చేయించి తిరిగి పాఠశాలను మళ్లీ పునఃప్రారంభి స్తామని గురుకుల పాఠశాల జిల్లా అధికారి ఉదయశ్రీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1988లో ఈ పాఠశాల భవనాన్ని ప్రారంభించారని అప్పటినుండి పాఠశాల ఎంతోమంది పేద విద్యార్థులు అక్కడ చదువుకోవడం మంచి విద్యాబోధనతో చక్కటి వాతావరణంలో పుణ్యక్షేత్రంలో ఈ పాఠశాలను అప్పటి అధికారులు రాజకీయ నేతలు ప్రారంభించడం జరిగిందన్నారు. తిరిగి మళ్లీ అదే పాఠశాలను ప్రారంభించేందుకు ప్రభుత్వానికి నివేదికను పంపించామన్నారు. ప్రస్తుతం పాఠశాలకు మరమత్తు పనులు కొన్ని భవనలకు చేపించి పాత గురుకుల పాఠశాలలో మళ్లీ తరగతులను ప్రారంభించేందుకు రాష్ట్ర గురుకుల పాఠశాల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. పాఠశాల ప్రారంభోత్సవానికి శ్రీకారం చుడతామని ఆమె తెలిపారు. ప్రస్తుతం పాఠశాలను తోట్లపల్లిలో కొనసాగించేందుకు చూస్తున్నామని ప్రస్తుతం గురుకుల పాఠశాలలో 700 మంది విద్యార్థులు ఉన్నారని ఐదో తరగతి నుండి, ఇంటర్ వరకు విద్యార్థులు చదువుతున్నారన్నారు. వారికి పాఠశాలలో కొంత విద్యార్థులకు వసతులు సరిగ్గా లేవని 700 మంది విద్యార్థులకు నలుగురు వంటకు మనుషులు చేస్తున్నారని వర్కర్ల కొరత ఉందని ఆమె దృష్టికి తీసుకెళ్లడంతో ఈ విషయంపై రాష్ట్ర కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ప్రస్తుతం సిబ్బంది సమస్యలను ఇప్పట్లో పరిష్కరించలేమని త్వరలో పరిష్కరించేందుకు చూస్తామన్నారు. రాబోయే జూన్ నాటికి పాతగురుకుల పాఠశాలను మరమ్మత్తు పనులను చేసి అక్కడ పాఠశాలను విద్యార్థులను పాఠశాలలో చేరే విధంగా చూస్తామని వారు తెలిపారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో తాగునీటి సమస్య నీటి సమస్యలు ఉన్నాయని ఈ సమస్యలకు శ్రీకారం చుడతామని ఆమె తెలిపారు.

శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా మొక్కల చంద్రశేఖర్ రెడ్డి

11 మంది సభ్యులతో పాలకమండలి ఏర్పాటు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి గ్రామ దేవత అయిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానం పాలకమండలి అధ్యక్షులుగా మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, మరో 11 మంది సభ్యులను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వీరి పదవీ కాలం రెండేళ్లపాటు ఉంటుందని ఆదేశాలలో పేర్కొంది. పాలక మండల సభ్యులుగా ఆర్. వెంకట ముని, ఎం.గోపీనాథ్, కె.దుర్గా, డి.మునిరత్నమ్మ, పి.పాపమ్మ, జి.దేవి, ఎం.గోపాల్ రెడ్డి, యు.భారతి, ఎం.యోగానంద, బి.వి.స్వప్న, ఎక్స్ అఫీషియో సభ్యురాలుగా పి.పద్మావతి నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయింది. ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, పాలక మండలి ఎమ్మెల్యే పులివర్తి నానిని కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే పులివర్తి నాని పాలక మండల సభ్యులను సన్మానించి అమ్మవారి ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. నూతన పాలకమండలి నియామకం పట్ల పలువురు పాలక మండలి సభ్యులకు అభినందనలు తెలిపారు.

భద్రతా కారణాల దృశ్యా రాయలకోట సందర్శన నేటి మధ్యాహ్నం రెండు గంటల వరకే

విశాలాంధ్ర-చంద్రగిరి: తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలో ఉన్న ప్రముఖ చారిత్రక మరియు పర్యాటక స్థలమైన చంద్రగిరి కోటలో కొన్ని భద్రతా కారణాల దృష్ట్యా 14.09.2025 తేది (ఆదివారం) నాడు మధ్యాహ్నం 2:00 గంటల వరకు మాత్రమే పర్యాటకులకు సందర్శన నిమిత్తం అనుమతించబడుతుందని తహసీల్దార్ శివరామ సుబ్బయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కోట సందర్శనకు వచ్చే పర్యాటకులు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని ఆయన పర్యటకులను కోరారు. చంద్రగిరి కోట తేదీ: 15.09.2025 (సోమవారం) నుండి యథాతథంగా పర్యాట కులకు సందర్శన నిమిత్తం అందుబాటులో ఉంటుందని తహసిల్దార్ శివరామ సుబ్బయ్య అధికారికంగా ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

పమాదంలో మరణించిన టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 5 లక్షల చెక్కు పంపిణీ చేయడం జరిగినది. బైరెడ్డిపల్లి మండలం లక్కనపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఎం హరి జూన్ నెల ఆరవ తారీఖున గంగవరం మండలం ఆలకుప్పమ్ నుంచి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అతను అక్కడే అశువులుబాశాడు. ఇతని మృతిపై పార్టీ సభ్యులు, శాసనసభ్యులు స్పందించి టిడిపి కార్యకర్తకు రావలసిన భీమా డబ్బు ఐదు లక్షల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగినది. సకాలంలో తమ కష్టాలను గుర్తించి ఆర్థికంగా ఆదుకున్నందుకు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రుణపడి ఉంటామని మృతుడి కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్ నాయకులు రఘుచంద్రగుప్త దివాకర్ రెడ్డి చిన్న కృష్ణ మంజునాథ్ రెడ్డి ప్రసాద్ గణేష్ జలందర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటలేదు.. నగదు చెల్లించలేదు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పర్యావరణ పరిరక్షణ అవగాహనపై ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న గ్రామాలలో మొక్కలు నాటుటకు ఉపాధి హామీ మండల పరిషత్ అధికారులు సంయుక్తంగా మొక్కలను కొనుగోలు చేశారు. జూన్ 5 తేదీ పెద్ద ఎత్తున మొక్కలు పంపిణీ చేయడానికి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో నిల్వ చేశారు. నాడు తూతు మంత్రంగా మొక్కలు పంపిణీ చేశారు. మిగిలిన మొక్కలను ప్రతి గ్రామంలో ప్రజా ప్రతినిధుల చేతులుగా అందిస్తామని వెల్లడి చేశారు. నాలుగు నెలలు గడుస్తున్న చెట్లకు మోక్షం కనబడలేదు. కార్యాలయాల ఎదుట ఉంటే ప్రశ్నిస్తారన ఆలోచనతో సదురు అధికారులు ఉపాధి హామీ భవనం వెనుక భాగంలో నిల్వ చేశారు. వాటికి ఎలాంటి నీటి సౌకర్యం లేకపోవడంతో ఏండిపోతున్నాయి. ఆపైన మొక్కలును పశువులు విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నాయి. ఉపాధి హామీ పథకం కింద కొనుగోలు చేసిన మొక్కలకు నేటికి నగదు చెల్లించలేదు. గ్రామాల్లో చెట్లు నాటలేదు, అధికారులు నిర్లక్ష్యం వైఖరితో పర్యావరణ పరిరక్షణ కుంటుపడుతున్నది. పర్యావరణ కాపాడాల్సిన అధికారులే, నిర్లక్ష్య వైకిరికి నిదర్శనం. జిల్లా అధికారులు స్పందించి మొక్కలు పంపిణీ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచడానికి మరియు ప్రజలను పర్యావరణ పరిరక్షణలో ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ మొక్కలు పంపిణీ నోచుకోలేదు.

రాజీయే రాజ మార్గం: సీనియర్ సివిల్ జడ్జి రాజేష్

విశాలాంధ్ర-గూడూరు: చిన్నచిన్న గొడవలతో కేసులు పెట్టుకుని సంవత్సరాలు తరబడి కోర్టులు చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బుని వృధా చేసుకోకుండా లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ చేసుకొని ఇరువర్గాల వారు ఆనందంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని కోర్టు ఆవరణంలో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్ మాట్లాడుతూ... కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందని, లోక్ అథాలత్ ద్వారా కేసు పరిష్కరించుకుంటే హైకోర్టుకు అప్పీలు ఉండదని తెలిపారు. చిన్నచిన్న గొడవలతో కేసులు పెట్టుకొని కోర్టులు చుట్టూ సంవత్సరాల తరబడి తిరుగుతూ ఉంటారని, ఇరు వర్గాల వారు మాట్లాడుకొని లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకుంటే ఇద్దరూ విజయం సాధించినట్లేనని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బివి సులోచన రాణి, ఏపీపీ లక్ష్మీనారాయణ, బార్ వైస్ ప్రెసిడెంట్ పి.హరి ప్రసాద్, న్యాయవాదులు పార్వతయ్య, కోటేశ్వరరావు, మహబూబ్ బాషా, పోలీసు మరియు కోర్టు సిబ్బంది. కక్షిదారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దంపతులకు శరవన్నవరాత్రుల ఆహ్వానం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: విజయదశమిని పురస్కరించుకొని తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగునున్న శరవన్నవరాత్రులకు విచ్చేసి అమ్మవారి ఆశీర్వాదం పొందాలని కోరుతూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతులకు శ్రీ చెంగాలమ్మ ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.ప్రసన్న లక్ష్మి ఆహ్వాన పత్రిక అందజేశారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో కార్యనిర్వహణాధికారి ప్రసన్న లక్ష్మి ఎమ్మెల్యే దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి, శరవన్నవరాత్రుల ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా బీమా చెక్కు పంపిణి

విశాలాంధ్ర-పలమనేరు: బైరెడ్డిపల్లి మండలంలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి పార్టీ తరపున అందిన ప్రమాద భీమా చెక్కును పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి బాధిత కుటుంబీకులకు శనివారం అందజేశారు. బైరెడ్డిపల్లి మండలం లక్కన పల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ఎం.హరి జూన్ 6న గంగవరం మండలంలోని ఆలకుప్పం నుంచి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనం పై వస్తుండగా కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఇలా ఉండగా మృతుడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో ప్రమాద భీమా వర్తించింది. దీంతో పార్టీ తరఫున అందిన 5 లక్షల ప్రమాద బీమా చెక్కును స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పార్టీ కార్యాలయంలో మృతుని కుటుంబీకులకు అందజేశారు. కష్టకాలంలో తమను ఆర్థికంగా ఆదుకున్నందుకు పార్టీకి మరియు ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, నాయకులు రఘుచంద్రగుప్త, దివాకర్ రెడ్డి, చెన్న కృష్ణ, మంజునాథ్, రెడ్డి ప్రసాద్, గణేష్, జలంధర్, రమణ తదితరులున్నారు.

ఘనంగా ప్రవక్త పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-వి.కోట: మండలంలోని కృష్ణాపురం సమీపంలో ఉన్న సయ్యద్ అలీ పీరాన్ ఎడుకేషనల్, చారిటిబల్ ట్రస్ట్ లో శనివారం దారుల్ ఉలూమ్ ఆధ్వర్యంలో అహ్లె సున్నత్ హజ్రత్ సయ్యద్ అలీ పీరాన్ ఖాదరీ వారి ఆధ్వర్యంలో మహ్మద్ ప్రవక్త 1500వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి ప్రవక్త కు సంబంధించిన వివిధ చారిత్రక వస్తువులను సందర్శకుల కోసం దర్శనార్థం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్టీ ఎస్. ఎం. జే. జుహూరీ మాట్లాడుతూ.. ప్రపంచ శాంతి సందేశకులు మహ్మద్ ప్రవక్త మార్గంలో పయనించేందుకు ప్రతి ముస్లిం సిద్ధంగా ఉండాలని సూచించారు. తమ ట్రస్ట్ లో వరుసగా ఇది 19 వ సంవత్సరం చేపట్టిన కార్యక్రమమని తెలిపారు. కార్యక్రమంలో స్థానికులతో పాటు చిత్తూరు జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై ప్రవక్త కు చెందిన ఆనవాళ్లను దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తారని ఈ పవిత్రమైన పర్వదినాన్ని జరుపుకునేందుకు సరిహద్దు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక నుండి అనేక మంది వచ్చారని అన్నారు. ప్రతి సంవత్సరం అంతకంతకూ పెరుగుతూ ముస్లిం సోదరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ నివాసులుతో పాటు జిల్లా పరిషత్ ముఖ్య సలహాదారు ఎస్.ఎ.గౌస్ లు హాజరై ప్రవక్త కు చెందిన వస్తువులను సందర్శించారు. పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్రస్ట్ తరపున వేలాదిగా వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కార్య నిర్వాహకులు సయ్యద్ ముజాహిద్, సయ్యద్ ఇస్మాయిల్ (వేలూరు) మౌలానా సలీముద్దీన్, నియామతుల్లా, ప్రధానోపాధ్యాయులు మహ్మద్ అలీ, ట్రస్ట్ కార్యదర్శి రియాజ్ అహ్మద్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాములు రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని మేలుమాయి గ్రామానికి చెందిన పలమనేరు ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీరాములు రెడ్డితో పాటు వారి కుటుంబీకులను పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పరామర్శించారు. శ్రీరాములు రెడ్డి పెద్ద కుమారుడు దామోదర్ రెడ్డి ఆకస్మిక మరణం చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న ఆయన దామోదర్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబీకులను పరామర్శించి తన సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ సంతాప కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు గంగవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి మరియు శ్రీనివాసులు తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

ఆల్ ఇండియా ర్యాంక్ సాధించిన మండల వాసి

విశాలాంధ్ర - రామాపురం: మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ కొత్త రోడ్డు నారాయణపురం చెందిన ఏనుగుల నవీన్ హా ర్టికల్చర్ పీహెచ్డీ చేయడానికి ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో జాతీయస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించాడు చిన్నతనంలోనే తండ్రిని పోగొ ట్టుకున్న నవీన్ ఒకటి నుండి 8వరకు శ్రీ శారద హైస్కూల్ వేంపల్లి 9, 10 జిల్లా పరి షత్ హైస్కూల్ వేంపల్లి అనంతపురం జిల్లా మడకశిర హార్టికల్చర్ డిప్లమా అన్నమయ్య జిల్లా రైల్వేకోడూర్ అనంతరాజుపేట బిఎస్సి ఎం ఎస్‌సి పూర్తి చేసి హార్టికల్చర్‌లో పీహెచ్డీ చేయడానికి ఎండన్స్ రాయగా ఆల్ ఇండియా స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడంతో పలువురు నవీన్‌ను ప్రశంసించారు చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన తల్లి అంగన్వాడి టీచర్‌గా పనిచేస్తూనే తన కుమారుని ఉన్నత చదువు చదివించిన తల్లి ఆశలు నెరవేరుస్తూ నవీన్ ఉన్నత స్థాయికి రాగలిగాడు.

ఘనంగా సన్మానం

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: నందవరం చౌడేశ్వరి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబెర్‌గా నియమించబడిన వుట్టి శారద, నాగశయనంను మాజీ దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ రాగా నరసింహారావు మరియు హనుమాన్ నగర్ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానం సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాగ పెద్ద నరసింహులు, రాగ వీరయ్య, అల్లి చంద్రశేఖర్, దేవరశెట్టి కొండయ్య, గిద్దలూరు సుబ్బరాయుడు, గిద్దలూరు రమణ, గిద్దలూరు బాలగంగాధర్, మచ్చ ఆదినారాయణ, చంటి, ముని తదితరులు పాల్గొన్నారు.

చివరి ప్రయాణానికి చేయూత

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: స్థానిక ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తుతెలియని వ్యక్తి మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి 3 రోజులు బంధువులు ఎవరు లేకపోవడంతో హాస్పటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రాను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం సాయంత్రం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్, కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిషెట్టి వెంకటాలక్ష్మమ్మ, సుమన్ బాబు, ప్రసన్న కుమార్, సురేష్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 9182244150 అనే ఈ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

వంతెనపై మట్టి కుప్పలు నిలువలు.. రాకపోకలకు ఇక్కట్లు

విశాలాంధ్ర -సిద్ధవటం: హై లెవెల్ వంతెన పై మట్టి కుప్పల నిలువతో వాహనాల రాకపోకలకు ఇక్కట్లుగా మారడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తాయి మండల కేంద్రమైన సిద్ధవటం హై లెవెల్ వంతెన పై ఆగస్టు 27న జరిగిన వినాయక చవితి వేడుకల్లో భాగంగా పలు గ్రామాల నుండి వచ్చిన వినాయక విగ్రహాల నిమజ్జనానికి వంతెన పై భాగమున రోడ్డుకు ఒకవైపున మట్టి రహదారి ఏర్పాటు చేసి గణనాథుడి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. వినాయకుని ఉత్సవాలు అనంతరం మట్టి కుప్పలు తొలగించకపోవడంతో వాహన రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది రాత్రి వేళల్లో రహదారి కనపడక అవస్థలు పడుతున్నామని తెలిపారు హై లెవెల్ వంతెన పై ఉన్న మట్టి కుప్పలు తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని వాహనదారులు గ్రామస్తులు తెలిపారు. మట్టి కుప్పలు తొలగింపు పై సచివాలయ కార్యదర్శి దాసరి రత్నరాజు వివరణ కోరగా హై లెవెల్ వంతెన పై ఉన్న మట్టి కుప్పలు సోమవారం తొలగింపు చర్యలు చేపట్టి వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బందికరంగా లేకుండా చూస్తామన్నారు.

భాషలు ఏకమైతే దేశం బలపడుతుంది..

- నేడు హిందీ భాషాదినోత్సవం



విశాలాంధ్ర-పులివెందుల: భారతదేశపు విభిన్నతలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిన భాషలలో హిందీ భాషకు ప్రత్యేక స్థానం ఉంది. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీన "హిందీ దినోత్సవం"ను దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగ సభ హిందీని భారత రాజ్యాంగం లోని అధికార భాషగా అంగీకరించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఈ రోజున హిందీ భాషా ప్రాధాన్యతను గుర్తుచేసుకుంటూ, దాని విస్తృత ప్రాచుర్యం కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. హిందీ భాషను మాట్లాడే వారి సంఖ్య ప్రపంచవ్యాప్తంగా 60 కోట్లకు పైగా ఉంటుంది. ఉత్తర భారత రాష్ట్రాలలో ప్రధాన భాషగా ఉండే హిందీ, నేటి కాలంలో దేశవ్యాప్తంగా విస్తరించింది. సాహిత్యం, సినిమా, మీడియా, సాంకేతిక రంగాలలో హిందీ ప్ర త్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఈ రోజు సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, విద్యాసంస్థలు హిందీ కవితా పఠనం, వ్యాస రచన, నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తాయి. హిందీని మరింత ప్రాచుర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బహుమతులు కూడా అందజేస్తుంది. హిందీ దినోత్సవం మనకు గుర్తు చేసే విషయమేమిటంటే - భాషలు ఏకమైతే దేశం బలపడుతుంది. హిందీతో పాటు మన ప్రాంతీయ భాషలతోనూ సమాన గౌరవం చూపడం ద్వారానే భారతీయ సంస్కృతి మరింత వెలుగొందుతుంది. భాష ఏకతకు ప్రతీక, హిందీ గౌరవం దేశ గౌరవం'అని ఈ హిందీ దినోత్సవం మనకు తెలియజేస్తుంది.

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి

- కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి కాని రాజకీయ మాటలు వద్దు అని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ హాజరై ఉన్నప్పటికీ కమిషనర్ అనూహ్యంగా సభ వదిలి వెళ్లిపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. క్వారమ్ సభ్యులు ఉన్న సందర్భంలో సభను నడిపే హక్కు పూర్తిగా చైర్మన్ దేనని స్పష్టం చేశారు. అయితే ఆ సమావేశంపై ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసంబద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టబద్ధమైన సమావేశానికి చట్టబద్ధత లేదని చెప్పడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమే అని, సభ చట్టబద్ధమా కాదా అన్నది ఎమ్మెల్యే మాట్లాడే విషయం కాదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సమావేశాన్ని కమిషనర్ వదిలి వెళ్లిపోవడంతో పై అధికారులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని, చివరికి గత్యంతరం లేక సభను కొనసాగించాల్సి వచ్చిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినా ప్రొద్దుటూరులో ఒక్క అభివృద్ధి పని కూడా పూర్తికాలేదని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు తెచ్చుకోలేకపోయారని, రైతులు యూరియా కోసం తంటాలు పడుతున్నా ఎమ్మెల్యే మాత్రం మౌనం వహిస్తున్నారు అని ఆరోపించారు. కౌన్సిల్ సమావేశం వాయిదా పడిపోయి ఉంటే ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్ వేలంపాట కూడా జరగకుండా పోయేదని తెలిపారు. పట్టణ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ప్రజా అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఇర్ఫాన్ బాష స్పష్టం చేశారు.

సచివాలయ ఉద్యోగులకు పని భారం తగ్గించండి

విశాలాంధ్ర-వీరబల్లి: అన్నమయ్య జిల్లా మన రాష్ట్రంలో రెండు లక్షల అరవై వేలు పైచిలుకు వాలంటీర్ వ్యవస్థ గత ప్రభుత్వం నియమించడం జరిగినది ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసి గ్రామ వార్డు సచివాలయంలో పనిచేసే 1,26,000 మంది సచివాలయ సిబ్బంది రాజ్యాంగ బద్ధమైనటువంటి నోటిఫికేషన్ ద్వారా ఎగ్జామ్ రాసి మెరిట్ ఆధారంగా వచ్చిన వారు వారిని కూటమి ప్రభుత్వం సర్వేలు మరియు పింఛన్ల పంపిణీ లోను మరియు 516 రకాలైనటువంటి సర్వీస్ లను పూర్తిగా సచివాలయ సిబ్బందికి అప్పగించి వాళ్లను ఆత్మ గౌరవాన్ని భంగం కలిగించేటట్టు ఈ కూటమి ప్రభుత్వము చర్య తీసుకున్నడం జరిగినది కావున వెంటనే వాలంటరీలకు కేటాయించిన విధులను ఉద్యోగులు వెంటనే గ్రామ వార్డు సచివాలయంలో పనిచేసే ఉద్యోగుస్తులకు ఒత్తిడి భారం పూర్తిగా సర్వేలలో పింఛన్లు పంపిణీలను మిగతా సర్వేలలో కూడా మినహాయించాలని అన్నమయ్య జిల్లా వాలంటరీల అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చెన్నూరు వెంకట్రామ శనివారం ఒక ప్రకటన తెలపడం జరిగినది.

ఏఐఎస్‌ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తుమ్మల లవకుమార్ ఎన్నిక

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: విజయవాడ కేంద్రంగా ఈనెల 11,12 తేదీలలో జరిగిన ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఏఐఎస్‌ఏ)రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ లో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్‌ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అన్నమయ్య జిల్లా నుం డి ఏఐఎస్‌ఎ జిల్లా అధ్యక్షులు తుమ్మల లవకు మార్‌ను రాష్ట్ర కమిటీ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా, అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. ఇది గమనించిన రాష్ట్ర నాయకత్వం మరో బాధ్యతను నాకు అప్పగించడం జరిగిందన్నారు. నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించిన సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ, భవిష్యత్తులో సంఘ నిర్మాణానికి కృషి చేస్తూ, విద్యా వ్యతిరేక విధానాలపై పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించడానికి కార్యాచరణ తయారు చేస్తామని తెలియజేశారు.

ఎవరిది ఈ పాపం

- రోడ్డు పక్కన ఉండటం శాపమా

విశాలాంధ్ర-రాజంపేట: రోడ్డు పక్కన పది మందికి నీడ ఇవ్వడం తప్ప అదే ఈరోజు మాకు శాపంలా మారింది ఇది ఎవరి పాపం అని దీనంగా రోడ్డుపైన మొండిగా దీనవదనంతో వేడుకుంటున్నాయి. విద్యుత్తు, మున్సిపాలిటీ అధికారులకు రెండో శనివారం అంటేనే అది వారికి పండగలా ఉంటుంది. చెట్లు పెరిగాయని, తీగలకు అడ్డొస్తున్నాయని నెపంతో చెట్లను తెగ నరుకుతున్నారు. పర్యావరణవేత్తలు, ఉన్నత అధికారులు మాత్రం పర్యావరణం పరిరక్షణ పేరుతో వేలు, లక్షలు ఖర్చు పెడుతున్నారు తప్ప ఉన్న చెట్లను కాపాడాలన్న ధ్యాస లేకుండా పోతుంది. వాతావరణంలో కలుషితమైన అయినా గాలిని తగ్గించేందుకు ప్రపంచ సమాజం నడుము బిగిస్తుంటే రాజంపేటలో అధికారుల తీరు మరోలా ఉంది. అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సగిలేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై

విశాలాంధ్ర-అట్లూరు: ఇతర రాష్ట్రాలలో జిల్లాలలో అకాల భారీ వర్షాలు ఉన్నందున, సగిలేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అట్లూరు ఎస్సై రామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని వేములూరు సగిలేరు లోలెవెల్ బ్రిడ్జి వద్ద ప్రవహిస్తున్న వరద నీటి ఉధృతిని ఆయన పరిశీలించారు. సోమశిల జలాశయం నీటిమట్టం 78 టిఎంసిలు సామర్థ్యం కగా శనివారం నాటికి 72 టీఎంసీలునీరు నిలువ ఉన్నట్లు విశ్వనీయ సమాచారం. ప్రస్తుతం సగిలేరు బ్రిడ్జిపై సుమారు మూడు అడుగుల మేర నీరు నిల్వ చేరినట్లు ప్రజలు పరివాహక ప్రాంతంలో కాజ్ వే సగిలేరు బ్రిడ్జి వద్ద రాకపోకలపై అప్రమత్తంగా ఉంటూ కమలకూరు రోడ్డు మీదుగా డైవర్షన్ రోడ్డు ఏర్పాటును పక్కాగా నిర్వహించాలని, వరద ఉధృతి ఉన్నప్పుడు సగిలేరు బ్రిడ్జి పై రాకపోకలకు ఎవరికి అనుమతి లేదని ఆదేశించారు. ఇతర రాష్ట్రాలలో భారీ వర్షాలు, నీటిని విడుదల చేసినప్పుడు పెన్నా నది గుండా వరద నీరు సరిలేరు లో కలవడంతో వరద ఉధృతంగా ఉంటుందని, పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉంటుందన్నారు .ప్రవహిస్తున్న వరద నీటి గుండా ప్రజలు వెళ్లకుండా ఉండాలని, బ్రిడ్జి రోడ్డు దాటడం లాంటివి చేసి ప్రమాదాలు కొని తెచ్చుకోకూడదని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టా మనీసూచించారు. అలాగే సోమశిల ముంపు గ్రామాలైన చింతవాళ్ళపల్లి ,ఆకుతోటపల్లి గ్రామాల చుట్టూ లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఏం జరిగినా సమాచారం వెంటనే చేర వేయాలని సూచించారు. ముంపు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని సూచించారు.